


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



మంత్రి లోకేష్‌ను కలిసిన రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు మాధవ్

4



## రైతుకు తీపికబురు!

ధాన్యం బకాయిల చెల్లింపులకు నిధులు

రూ.672 కోట్లు విడుదలకు సర్కారు ఓకే

4

*రాష్ట్ర రైతాంగానికి కూటమి కేబినెట్ తీపి కబురు చెప్పింది. ధాన్యం బకాయిలు రూ.వెయ్యికోట్లలో రూ.672 కోట్ల నిధులు విడుదలకు నిర్ణయించింది. బకాయిల సొమ్ము నిధులు విడుదలైన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయిస్తూ.. నిధులు రైతుల ఖాతాల్లో వేసే బాధ్యతను పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ప్రభుత్వం అప్పగించింది.*

# అమరావతికి క్వాంటమ్





- వర్క్‌షాప్ విజన్ సాకారానికి మంత్రిమండలి నిర్ణయం
- రూ.4వేల కోట్ల పెట్టుబడులు రావొచ్చని అంచనా..
- హడ్కో రుణాలకు ప్రభుత్వ గ్యారెంటీలకు ఓకే
- జల్ జీవన్‌కు రూ.10వేల కోట్ల నిధుల సమీకరణకు నిర్ణయం
- నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు అదనపు భూముల సేకరణ
- ఏపీ స్పేస్ పాలసీ 2025-30కి ఆమోదం
- వైసీపీ భారీగా పెంచిన గ్రీన్‌ట్యాక్స్ తగ్గింపునకు నిర్ణయం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రిమండలి భేటీ
- వివరాలు వెల్లడించిన మంత్రి కొలుసు పార్థసారథి

2

## కుట్రల నిగ్గు తేలుద్దాం!

- ఏపీలోకి పెట్టుబడులు రాకుండా వైసీపీ దుర్మార్గం
- 200 కంపెనీలకు ఈ-మెయిళ్లపై సీఎం సీరియస్
- వైసీపీ బరితెగింపుపై మంత్రిమండలిలో చర్చ
- జరుగుతున్న బాగోతాన్ని సీఎం దృష్టికి తెచ్చిన పయ్యావుల
- కుట్రలపై విచారణ చేయిద్దామన్న సీఎం చంద్రబాబు
- బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నారంటూ తీవ్ర ఆగ్రహం
- ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలంటూ మంత్రులకు ఆదేశం

3

## ప్రజాసేవకే టెక్నాలజీ!

- అది సాధ్యమైనపుడే.. సాంకేతికతకు సార్థకత
- ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గించాలి
- సాగు మొదలుకుని... మార్కెటింగ్ వరకు రైతుకు అండ
- నాణ్యమైన విద్యతో పేదల భవిష్యత్‌ను తీర్చిదిద్దాలి
- 'గేట్స్ ఫౌండేషన్' కార్యక్రమాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

3

## నేడు మెగా పేరెంట్ టీచర్ మీట్ 2.0




- సరికొత్త రికార్డు దిశగా సమావేశం
- రాష్ట్ర వ్యాప్తంగా హాజరు కానున్న 2 కోట్ల మందికి పైగా విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు
- పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువులో సమావేశానికి హాజరు కానున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

4

ఐటీ ఉద్యోగాల పేరిట ఏజెంట్ల మోసం..

## థాయిలాండ్‌లో కష్టాల్లో ఏపీ యువకులు

- సురక్షితంగా తీసుకొస్తామని మంత్రి లోకేష్ భరోసా
- ఇలాంటి సంఘటనల నివారణకు ప్రభుత్వం చర్యలు
- ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశామని వెల్లడి
- వినియోగించుకోవాలని యువతకు సూచన



4

పరామర్శల పేరుతో

## విధ్వంసకర ర్యాలీలు

- పక్కా ప్రణాళికతోనే జగన్ పర్యటనలు
- శాంతిభద్రతల సమస్య సృష్టించే కుట్ర
- మామిడి పండ్లు ముందే సేకరించి, జగన్ రాగానే రోడ్లపై పోశారు
- పోలీసులను రప్పా..రప్పా నరకమంటారా ?
- జగన్ బంగారుపాళ్యం పర్యటనపై మంత్రి అచ్చెన్న ధ్వజం

6

## మహిళల పట్ల వైసీపీ తీరు సిగ్గుచేటు

- ప్రసన్న వ్యాఖ్యలు ఆ పార్టీ వైఖరిని బయటపెట్టాయి
- ప్రశాంతిరెడ్డికి నారా భువనేశ్వరి సంఘీభావం



4

చైతన్యరథం




# అమరావతికి క్వాంటమ్

అమరావతి (చైతన్య రథం): ఏపీ మంత్రి వర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలి పింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు, సరిహద్దుల విస్తరణ తదితర నిర్ణయాల కు ఆమోదముద్ర వేసింది. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన 27వ ఈ-కేబినెట్ సమావేశంలో పలు అంశా లపై మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాలను సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు. అమరా వతిలోని నేలపాడులో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల కోసం నిర్మాణంలోవున్న నివాస సముదాయం పనులు వేగవంతం చేయాలని కేబినెట్ నిర్ణయించింద న్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు రూ.524.70 కోట్ల నిధులను మంజూరు చేయ డానికి క్యాబినెట్ ఓకే చెప్పిందన్నారు. మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించి వివరాల ప్రకా రం -సీఆర్డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులను సమీక్షించే ప్రతిపాదనను ఆమోదించింది. కృష్ణా నదీ పరీవాహక ప్రాంత రీచ్‌లలో, ప్రకాశం బ్యారేజీ ముందుభాగంలో ఇసుక తొలగింపునకు రూ.286.20 కోట్ల పరిపాలనా ఆమోద ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. జల వనరుల శాఖలోని సీఈల అధీనంలోని 71 పనులను కొనసాగించేందుకు కేబినెట్ ఓకే చెప్పింది. నెల్లూరులోని రాళ్లపాడు మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్ట్ కుడి ప్రధాన కాల్వ అత్యవసర మరమ్మతులకు రూ.22.50 లక్షల పరిపాలనా ఆమోదానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ మరమ్మతులతో ప్రాజెక్ట్ కింద సాగునీటి సౌకర్యాలు మెరుగై.. రైతుల పంటలకు నీటి సరఫరా నిరంతరాయంగా లభిస్తుంది.

ఏపీ విమానాశ్రయాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్‌కు ప్రభుత్వ షార్ట్‌ఫాల్ గ్యారెంటీ అందించేందుకు కేబినెట్ ఓకే చెప్పింది. ఏపీఏడీసీఎల్‌కు కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, అమరావతి విమానాశ్రయాల అభివృద్ధికి నిధుల కోసం, కుప్పం విమానాశ్రయానికి వైబిలిటీ గ్యాప్ ఫండింగ్ సపోర్ట్ కోసం, ఏపీఏడీసీఎల్ అత్యవసర పెండింగ్ బాధ్యతలు క్లియర్ చేయడానికి ఉద్దేశించిన రూ.1000 కోట్ల రుణాన్ని హడ్కో నుంచి సమకూర్చుకునేందుకు కేబినెట్ ఆమోదించింది. తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. గ్లోబల్ సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ నెట్‌వర్క్ కింద వ్యూహాత్మక సహకారంతో అమరావతిలో "వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ -సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ సైబర్ రెసిలియన్స్" స్థాపనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. మూడేళ్లపాటు ఈ కేంద్ర నిర్వహణకు అంచనా బడ్జెట్‌గా రూ.36.00 కోట్లు నిర్ణయించారు. జల్ జీవన్ మిషన్ కింద రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్ కోసం అవసరమైన రూ.10,000 కోట్లను ప్రభుత్వరంగ షెడ్యూల్డ్ బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుండి రుణాల ద్వారా సమీకరణకు, స్వయంప్రతిపత్తి సంస్థగా "ఆంధ్రప్రదేశ్ జల్ జీవన్ వాటర్ సప్లై కార్పొరేషన్" స్థాపనకు కేబినెట్ ఓకే చెప్పింది. వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రీన్ ట్యాక్స్‌ను విపరీతంగా పెంచారు. దాన్ని రూ.3వేల వరకు తగ్గించేందుకు కేబినెట్ నిర్ణయించింది. కొత్త పన్ను రేట్లను రూ.1,500, రూ.3,000గా నిర్ధారించారు. ఈ నిర్ణయంతో 9,56,429 మందికి లబ్ధి చేకూరనుంది.



- వర్క్‌షాప్ విజన్ సాకారానికి మంత్రిమండలి నిర్ణయం
- రూ.4వేల కోట్ల పెట్టుబడులు రావొచ్చని అంచనా..
- హడ్కో రుణాలకు ప్రభుత్వ గ్యారెంటీలకు ఓకే
- జల్ జీవన్‌కు రూ.10వేల కోట్ల నిధుల సమీకరణకు నిర్ణయం
- నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు అదనపు భూముల సేకరణ
- ఏపీ స్పేస్ పాలసీ 2025-30కి ఆమోదం
- వైసీపీ భారీగా పెంచిన గ్రీన్‌ట్యాక్స్ తగ్గింపునకు నిర్ణయం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రిమండలి భేటీ
- వివరాలు వెల్లడించిన మంత్రి కొలుసు పార్థసారథి

అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. 2025 జూన్ 30న జరిగిన అమరావతి క్వాంటమ్ వ్యాలీ వర్క్‌షాప్‌లో ప్రతిపాదించిన విజన్‌ను సాకారం చేయడంలో కీలకమైన మైలురాయిగా ఇది నిలువనుంది. ఆంధ్రను క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్దేందుకు దేశ విదేశాలకు చెందిన క్వాంటమ్ దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, మేధావులతో మొన్నటి సదస్సులో డిక్లరేషన్ ఇచ్చారు. ఈ సదస్సులో క్వాంటమ్ వ్యాలీ దిశానిర్దేశం చేస్తూ కార్యాచరణ ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించడం జరిగినది. త్వరలో ప్రపంచ క్వాంటమ్ కంప్యూటింగ్ సంస్థలను, భౌతిక క్వాంటమ్ హార్డ్‌వేర్‌ను స్థాపించి, విశ్వవిద్యాలయాలు, స్టార్టప్‌లు మరియు పరిశోధన సంస్థల సహకారంతో నిర్వహించనున్నారు. రాష్ట్రంలో యువతకు పలు ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి. అమరావతిలో 50 ఎకరాల్లో ఏర్పాటు కానున్న క్వాంటమ్ వ్యాలీకి రూ.4 వేల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్నట్టు ప్రభుత్వ అంచనా. జనవరి 1, 2026న అమరావతిలో క్వాంటమ్ సిస్టమ్‌ను దక్షిణాసియాలోనే మొదటిగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో అమరావతిని ప్రపంచ క్వాంటమ్ హబ్‌గా ఆవిష్కరిస్తారు. అత్యాధునిక పరిశోధన, ప్రతిభ మరియు పెట్టుబడులను ఆకర్షిస్తారు. పరిశోధన, ఆవిష్కరణలకు ప్రోత్సాహం, భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు, స్టార్టప్‌లు ప్రపంచస్థాయి క్వాంటమ్ మౌలిక సదుపాయాలను పొందగలుగుతాయి, స్వదేశీ సాంకేతికత, మేధో సంపత్తి అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. వేలాది విద్యార్థులు, పరిశోధకులు, నిపుణులు కొత్త అభ్యాస, ఉద్యోగావకాశాల ప్రయోజనం పొందుతారు. దీంతో పారిశ్రామిక రంగంలో పెట్టుబడుల ప్రోత్సాహం సాధ్యమవుతుంది. క్వాంటమ్ సాంకేతికత ఫార్మాస్యూటికల్స్, పదార్థాలు, వ్యవసాయం, లాజిస్టిక్స్, సైబర్ సెక్యూరిటీవంటి రంగాలను విప్లవాత్మకంగా మార్చే సామర్థ్యం కలిగిఉంది. క్వాంటమ్ ఆధారిత ఆవిష్కరణలో ప్రపంచానికి ఏపీ మార్గదర్శకం కానుంది. అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లిలో ప్రతిపాదిత బల్క్ డ్రగ్ పార్క్ సరిహద్దు మార్చడానికి, ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ స్థాపనకు కేటాయించిన భూముల తరలింపునకు పరిహారంగా అదనంగా 790 ఎకరాల భూములను సేకరించడానికి, మొత్తం 2001.80 ఎకరాల భూములను బల్క్ డ్రగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు బదిలీ చేయడానికి, స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఫీజుకు మినహాయింపు ఇవ్వడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

ఏపీ స్పేస్ పాలసీ 4.0కు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రాన్ని భారతదేశంలో స్పేస్ రంగానికి ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యించింది. దీనిలో భాగంగా స్పేస్ టెక్నాలజీ, ఉపగ్రహ అభివృద్ధి, పరిశోధన, వాణిజ్య స్పేస్ కార్యకలాపాల అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చింది. పాలసీ ప్రకారం, స్టార్టప్స్, ప్రైవేట్ సంస్థలు, విద్యా సంస్థలు స్పేస్‌రంగంలో భాగస్వామ్యం కావడాన్ని ప్రోత్సహిస్తుంది. రాష్ట్రంలో స్పేస్ పార్కులు, లాంచ్‌ప్యాడ్లు, గ్రౌండ్ స్టేషన్ల ద్వారా అవసరమైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి కానున్నాయి. అలాగే, ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్‌తో పాటు దేశీయ, అంతర్జాతీయ ప్రైవేట్ స్పేస్ సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పడతాయి. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్, నూతన పరిశోధనలకు ప్రోత్సాహం లభిస్తుంది. పెట్టుబడులను ఆకర్షించేందుకు సబ్సిడీలు, సులభమైన వ్యాపార విధానాల కోసం చర్యలు తీసుకుంటారు. విద్యారంగంలో అంతరిక్ష పరిశోధనపై శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తారు.

నెల్లూరు జిల్లాలో బీపీసీఎల్ పెట్రోలియం రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ప్రాజెక్ట్, ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్, ఇంటిగ్రేటెడ్ సోలార్ సెల్ మాన్యుఫాక్చరింగ్ ప్రాజెక్ట్, రామయ్యపట్నం పోర్ట్ రెండవ దశ.. సంబంధిత లాజిస్టిక్స్, పారిశ్రామిక టౌన్‌షిప్ ప్రాజెక్టుల కోసం భూమి సేకరణ ప్రక్రియను పూర్తి చేయడానికి రెండేళ్ల కాలానికి కందుకూరు, కావలిలో స్పెషల్ కలెక్టర్ యూనిట్, 5 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యూనిట్ల ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. క్యాపిటల్ సిటీ స్థాపనకై అవసరమైన భూములను సీఆర్డీఏ సేకరించడం వలన జీవనోపాధిని కోల్పోయిన కుటుంబాల ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిరుపేద పింఛను ప్రయోజనాన్ని విస్తరించడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. కోకో రైతులకు సరసమైన ప్రోత్సాహక ధరలను అందించడానికి, ఆర్థిక ప్రగతికి మద్దతునిస్తూ.. రాష్ట్రంలో కోకో సాగును స్థిరీకరించేందుకు, నష్టాలకు అమ్ముకోకుండా రైతులను రక్షించడానికి ప్రభుత్వ మద్దతు ధరగా కిలోకు రూ.50/- చొప్పున రూ.14.884 కోట్లు మంజూరు చేయడానికి, ప్రస్తుత సీజన్‌లో నిర్దేశించిన అమ్ముడుపోని 2976.76 మెట్రిక్ టన్నుల కోకో గింజలను ప్రామాణిక ఆపరేటింగ్ విధానంతో సేకరించేందుకు మంత్రిమండలి ఆమోదం తెల్పింది. ప్రస్తుత సీజన్‌లో మామిడి రైతులకు లాభదాయక ధరలు అందించి, వారి ఆర్థిక ప్రగతికి మద్దతు నివ్వడానికి మంత్రిమండలి నిర్ణయించింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి సాగు కొనసాగేలా చేయడానికి, ప్రస్తుత సీజన్‌లో 6.5 లక్షల మెట్రిక్ టన్నుల తోతాపూరి మామిడి సేకరణక కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రభుత్వం నిర్ణీత ప్రమాణ నిర్వహణ విధానం ప్రకారం కిలోకు రూ.4 చొప్పున ప్రభుత్వ మద్దతు ధరగా మొత్తం రూ.260 కోట్ల మంజూరుకు మంత్రిమండలి ఆమోదించినట్టు మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.

# ప్రజాసేవకే టెక్నాలజీ!

- అది సాధ్యమైనపుడే.. సాంకేతికతకు సార్థకత
- ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గించాలి
- సాగు మొదలుకుని... మార్కెటింగ్ వరకు రైతుకు అండ
- నాణ్యమైన విద్యతో పేదల భవిష్యత్‌ను తీర్చిదిద్దాలి
- 'గేట్స్ ఫౌండేషన్' కార్యక్రమాలపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి (చైతన్య రథం): అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడైనా సరే తాను టెక్నాలజీ గురించి పదేపదే మాట్లాడేది ప్రజల కోసం.. ప్రజలకు మెరుగైన సేవలందించడం కోసమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వివిధ శాఖల్లో గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాకులో సీఎం చంద్రబాబు సమీక్షించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, పర్యావరణం, ఇన్ఫ్రా, ఆర్టీజీఎస్, స్వర్ణాంధ్ర విజన్-2047, ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగ్‌వంటి అంశాల్లో గేట్స్ ఫౌండేషనుతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. ఆయా రంగాల్లో టెక్నాలజీని వినియోగించుకుని ప్రజలకు సేవలను మరింత దగ్గర చేసే అంశంపై గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకుంటోంది. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి చేపడుతున్న కార్యక్రమాల ప్రగతి, పురోగతివంటి అంశాలపై సీఎం చంద్రబాబు చర్చించారు.

### టెక్నాలజీ కావాలి.. ప్రజలకు ఉపయోగపడాలి

"ఆధునిక ప్రపంచంలో టెక్నాలజీ పెద్దఎత్తున అందుబాటులో ఉంది. టెక్నాలజీ ద్వారా చాలావరకు పనులు త్వరితగతిన పూర్తి చేయగలుగుతున్నాం. అయితే ఆ టెక్నాలజీని ప్రజలకు ఎంతవరకు చేరువ చేయగలిగామనేదే ప్రధానం. రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సేవలందిస్తోంది. ఆగస్టు 15నాటికి.. దాదాపు 95నుంచి 97శాతం ప్రభుత్వ సేవలు ప్రజలకు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి వస్తాయి. ఈ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు.. వారికి అర్థమయ్యేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. బిల్ గేట్స్ ఫౌండేషన్ వద్ద ప్రపంచవ్యాప్తంగా ఆయా రంగాల్లో అనుసరించే విధానాలకు సంబంధించిన సమాచారం ఉంటుంది. అలాగే టెక్నాలజీ పరంగా ఆయా అంశాల్లో ఎలా ముందుకెళ్లాలనే విషయంలోనూ వారికి నైపుణ్యముంది. అందుకే వారితో కలిసి పని చేస్తున్నాం. అయితే ఆయా రంగాల్లో మనం అందిపుచ్చుకున్న సాంకేతికతను ప్రజలకు.. మరీ ముఖ్యంగా పేదలకు అందుబాటులోకి తేవాలి. టెక్నాలజీ ద్వారా ప్రజలు లాభం పొందాలి. అప్పుడే సాంకేతికతకు సార్థకత చేకూరుతుంది" అని చంద్రబాబు అన్నారు.

### విద్య, వైద్యం ప్రజలకు భారం కాకూడదు..

"వైద్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లో ప్రభుత్వం టెక్నాలజీని వినియోగించడానికి ప్రత్యేక కారణముంది. ఈ రంగాలు ప్రజలు, పేదలకు అత్యంత అవసరమైనవి. రానురాను వైద్యమనేది సామాన్యునికి భారంగా మారుతోంది. ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గాలి. కొన్ని కొన్ని రోగాలకు కోట్లాది రూపాయల మేర డబ్బులు అవసరమవుతున్నాయి. అందుకే ఆరోగ్యరంగాన్ని టెక్నాలజీతో అనుసంధానించే అంశంపై దృష్టి పెట్టాం. ప్రతి ఆరు నెలలకోసారి ప్రజలకు రక్త పరీక్షలు చేపట్టాలి. రోగాలు ఏమైనా వచ్చే అవకాశం ఉందా? అనేది ముందుగానే గుర్తించాలి. ఆ డేటా ఆధారంగా ప్రజలకు ముందుగానే ఆరోగ్య సలహాలు.. సూచనలు అందించేలా చూడాలి. ప్రజల హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేయడం ద్వారా వారికి కావాల్సిన వైద్య సేవలు, సూచనలు అందించాలి. ప్రతి రోజూ వ్యాయామం, యోగావంటివి చేస్తే.. సగం రోగాలు తగ్గిపోతాయి. అలాగే మన ఆరోగ్య పద్దతులు మార్చుకుంటే రోగాలు దరిచేరవు. ఇక పుట్టిన పిల్లల్లో వైకల్యం మొదలుకుని.. పోషకాహార లోపాలు ఏమైనా ఉన్నాయా? అనే విషయాన్ని గుర్తించగలగాలి. దీని కోసం కేర్ అండ్ గ్రో విధానాన్ని అనుసరిస్తున్నాం. ఎవరెవరికి ఏయే ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఉన్నాయో తెలుసుకుని.. వారిని నిరంతరం మానిటర్ చేసేలా ఉండాలి. ఆఫ్ లైన్, ఆన్ లైన్ మెడికల్ కన్సల్టేషన్ ఉండాలి. తక్కువ ఖర్చుతో వైద్యం అందాలి. ఇదంతా చేయాలంటే డేటా అవసరం. అది టెక్నాలజీతోనే సాధ్యం. ఆయుష్మాన్ భారత్ డేటా మిషనుతో మన దగ్గరున్న డేటాను అనుసంధానం చేసుకోవాలి. ఇక విద్యా ప్రమాణాలు మెరుగుపడాలన్న నేటితరంలో టెక్నాలజీ వినియోగం చాలా అవసరం. నాణ్యమైన విద్యను.. తక్కువ ఖర్చుతో పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఎలా అందించాలనే అంశాలను పరిశీలించాలి. ఇది టెక్నాలజీతో సులువవుతుంది. విద్యార్థులకు చక్కటి విద్యను అందించగలిగితే.. వారి భవిష్యత్తు అందంగా ఉంటుంది. పంటలు వేయడం మొదలుకుని.. పంట అమ్ముకునేంత వరకు రైతులు ఎలాంటి మెళుకువలు అనుసరించాలనే అంశంపై పక్కా సమాచారం అవసరం. భూసార పరీక్షలకు సంబంధించిన డేటా రైతులకు అందుబాటులో ఉంటే.. దానికి అనుగుణంగా సాగు చేస్తారు. ఏమైనా లోటుపాట్లుంటే సరిదిద్దుకుంటారు. అలాగే డిమాండుకు తగ్గట్టు ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉంది. పండించిన పంటను మంచి ధరకు వచ్చేలా చూడాలి. ఇలా రైతుకు ప్రతి అడుగులోనూ టెక్నాలజీ అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది" అని ముఖ్యమంత్రి సూచించారు.

### ప్రజలకూ కెపాసిటీ బిల్డింగ్ అవసరమే..

"ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగులో దేశంలోనే రాష్ట్రం నాలుగో స్థానంలో ఉంది. రాబోయే కాలంలో మరింత మెరుగ్గా ఉంటాం. కెపాసిటీ బిల్డింగ్ అనేది ఉద్యోగులకే కాకుండా.. ప్రజలకు అందుబాటులో ఉండేలా చూస్తాం. ఇప్పుడు ప్రతిదీ ఆన్‌లైన్‌లోనే ఉంది. ఫైళ్ల క్లియరెన్సు కూడా ఆన్‌లైన్‌లోనే చేస్తున్నాం. మెడికల్ ఎక్విప్‌మెంట్ తయారీ చేసే మెడ్ టెక్ జోన్ ఏపీలోనే ఉంది. ఇలాంటివి వేరే రాష్ట్రాల్లో లేవు. మెడ్ టెక్ జోన్‌కు మరింత టెక్నాలజీ హంగులద్దడం ద్వారా మరింత ముందుకు తీసుకెళ్లాలి. అమరావతిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తాం. ఈ యూనివర్శిటీ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిపుణులు రావాలి. దీనికి బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారం ఆశిస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులతో ఈ తరహా భేటీ ప్రతి రెండు నెలలకోసారి నిర్వహించుకుందామని ముఖ్యమంత్రి చెప్పారు. సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, బిల్ గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కుట్రల నిగ్గు తేలుద్దాం!

- ఏపీలోకి పెట్టుబడులు రాకుండా వైసీపీ దుర్గార్గం
- 200 కంపెనీలకు ఈ-మెయిళ్లపై సీఎం సీరియస్
- వైసీపీ బరితెగింపుపై మంత్రిమండలిలో చర్చ
- జరుగుతున్న బాగోతాన్ని సీఎం దృష్టికి తెచ్చిన పయ్యావుల
- కుట్రలపై విచారణ చేయిద్దామన్న సీఎం చంద్రబాబు
- బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నారంటూ తీవ్ర ఆగ్రహం
- ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలంటూ మంత్రులకు ఆదేశం

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను దెబ్బ తీసేలా వివిధ కంపెనీలకు వైసీపీ ముఠా ఈ-మెయిల్స్ పెట్టడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడులను అడ్డుకునేలా వైసీపీ చేస్తోన్న కుట్రలపై విచారణ చేయిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. బుధవారం అమరావతిలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. సమావేశంలో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేస్తూ.. పెట్టుబడులు అడ్డుకునేలా ఆయా సంస్థలకు మెయిల్స్ పెడుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఏపీఎండీసీ జారీ చేసిన బాండ్లల్లో పెట్టుబడులు పెట్టొద్దంటూ ఏకంగా 200 దేశ విదేశీ కంపెనీలకు తప్పుడు ఈ-మెయిళ్లు పెట్టారని ఆర్థిక మంత్రి పయ్యావుల సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వైసీపీనే తమ పార్టీ సానుభూతిపరులతో ఈ-మెయిళ్లు పెట్టించిందని సీఎంకు ఆధారాలు చూపించారు పయ్యావుల. తప్పులు చేసి.. ఆ తప్పులను ప్రత్యర్థుల మీదకు నెట్టడమనే కుట్రలను వైసీపీ ఆదినుంచీ అమలు చేస్తోందని సీఎం చంద్రబాబు ఆగ్రహ్యం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి నిధులు రాకుండా తెరవెనుక అడ్డుకోవడం.. పథకాలు అమలు చేయడం లేదని ప్రజల్లో దుష్ప్రచారం చేయడం.. ఆ పార్టీకి అలవాటుగా మారిందని దుయ్యబట్టారు. ఇలాంటి విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మంత్రులకు ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చారు. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా 200 కంపెనీలకు ఈ-మెయిళు పెట్టడాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పలువురు మంత్రులూ కోరారు. దీనికి స్పందించిన సీఎం.. ఏపీ బ్రాండ్ దెబ్బ తీసేలా ఈ-మెయిళ్లు పెట్టిన అంశంపై విచారణకు ఆదేశిస్తామన్నారు. మామిడి రైతుల విషయంలోనూ వైసీపీ ఇదేవిధంగా తప్పుడు అంశాలను దుష్ప్రచారం చేస్తోందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతికి నిధులు రాకుండా తప్పుడు ఫిర్యాదులు చేసింది వైసీపీ ముఠాలేనని ఈ సందర్భంగా పలువురు మంత్రులు గుర్తు చేశారు.



# రైతుకు తీపికబురు!

- ధాన్యం బకాయిల చెల్లింపులకు నిధులు
- రూ.672 కోట్లు విడుదలకు సర్కారు ఓకే

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర రైతాంగానికి మంత్రిమండలి తీపి కబురు చెప్పింది. ధాన్యం పాత బకాయిలు రూ.వెయ్యికోట్లలో రూ.672 కోట్ల నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో బుధవారం జరిగిన కేబినెట్ భేటీ ఈమేరకు నిర్ణయించింది. బకాయిల సొమ్మును నిధులు విడుదలైన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయాలని కూడా కేబినెట్ నిర్ణయించడం గమనార్హం. ఈ నిధులు రైతుల ఖాతాల్లో వేసే బాధ్యతను పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ప్రభుత్వం అప్పగించింది. ప్రజా పంపిణీ అవసరాలకు పౌరసరఫరాల సంస్థ ద్వారా గత రబీ సీజన్‌లో ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించింది. ఆ క్రమంలో మద్దతు ధరను రైతుల ఖాతాల్లో జమ చేయడంలో జాప్యం జరిగింది. దీంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) నుంచి ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా రూ.1,000 కోట్లు రుణం తీసుకోవడానికి అనుమతిస్తూ జులై 4న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులు వచ్చిన వెంటనే ధాన్యం బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేసేలా పౌరసరఫరాల సంస్థ అధికారులు చర్యలు చేపట్టనున్నారు. దీంతో ఈవారంలోనే రైతుల ఖాతాల్లో ధాన్యం బకాయిల సొమ్ము జమయ్యే అవకాశముంది.



కేబినెట్ నిర్ణయంపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ.. రైతులకు ధాన్యం కొనుగోలు బకాయిలు రూ.672కోట్లు విడుదలకు మంత్రివర్గం నిర్ణయించిందన్నారు. దీనివల్ల దాదాపు 32 వేలమంది రైతులకు లబ్ధి చేకూరుతోందన్నారు. 24 గంటల్లో రైతుల ఖాతాల్లో పెండింగ్ బకాయిలు జమ చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు.

# నేడు మెగా పేరెంట్ టీచర్ మీట్ 2.0

- సరికొత్త రికార్డు దిశగా సమావేశం
- రాష్ట్ర వ్యాప్తంగా హాజరు కానున్న 2 కోట్ల మందికి పైగా విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు
- పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువులో సమావేశానికి హాజరు కానున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ మరో రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ప్రభుత్వం గురువారం ఒకే రోజున 2 కోట్ల మందితో రెండో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (మెగా పేటీఎం) నిర్వహించనుంది. విద్యార్థులు, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీలు, ఉద్యోగులు, అధికారులు,దాతలు, పూర్వ విద్యార్థులు... ఇలా అందరినీ ఒకచోటుకు ప్రభుత్వం తీసుకొస్తోంది. ఈ బృహత్తర కార్యక్రమాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇది రెండో కార్యక్రమం. పుట్టపర్తి నియోజకవర్గం, కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో గురువారం జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి




చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ హాజరు కానున్నారు. విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఉపాధ్యాయులతో సీఎం మాట్లాడనున్నారు.

**61 వేల విద్యాసంస్థలు...**

**2 కోట్లమంది భాగస్వాములు**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్,అన్ ఎయిడెడ్, జూనియర్ కాలేజీలలో మెగా పీటీఎం 2.0ను ఒక ఉత్సవంలా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. 74,96,228 మంది విద్యార్థులు, 3,32,770 మంది ఉపాధ్యాయులు, 1,49,92,456 మంది తల్లిదండ్రులు, దాతలు ఈ వేడుకలో పాల్గొను న్నారు. మొత్తంగా 2.28కోట్ల మంది ఈ కార్యక్రమం లో భాగస్వాములు కానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈ మెగా పేరెంట్ టీచర్ సమావేశం సరికొత్త రికార్డు సృష్టించనుంది. ఇక ప్రతీ ఏడాది తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయ సమావేశాన్ని పీటీఎం పేరిట ప్రభుత్వం నిర్వహించనుంది. కార్పొరేట్ స్కూళ్లకు మాత్రమే పరిమితమైన ఈ పేరెంట్ టీచర్ మీటింగ్స్‌ను ప్రభుత్వ అధీనంలో నడిచే పాఠశాలల్లో సైతం నిర్వహించాలని మంత్రి నారా లోకేష్ సంకల్పించారు. ఈ మేరకు వరుసగా రెండో ఏడాది కూడా పండుగ వాతావరణంలో విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, ఇతర భాగస్వాములతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.

**తల్లిదండ్రులకు పురోగతి కార్డుల అందజేత**

తమ పిల్లలు చదువులో ఎంత పురోగతి సాధిస్తు న్నారు, వారి ప్రవర్తన ఎలా ఉంది, సామాజిక సమస్య లపై అవగాహన చేసుకుంటున్నారా అనే అంశాలపై తల్లిదండ్రులు నేరుగా తెలుసుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా కలగనుంది. అంతేకాదు... విద్యా ర్థుల చదువులకు సంబంధించిన సమగ్ర పురోగతి కార్డులను తల్లిదండ్రులకు ప్రభుత్వం అందించనుంది. తల్లిదండ్రులు కూడా వారి అభిప్రాయాలను, సూచనల ను ఈ వేదిక ద్వారా ప్రభుత్వంతో పంచుకోవచ్చు. పాఠశాల విద్యలో పనితీరు, మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై చర్చించుకునే సదవకాశం ఈ కార్యక్రమం ద్వారా కలగనుంది.



**మంత్రి లోకేష్‌ను కలిసిన రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు మాధవ్**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్... మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లి నివాసంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాధవ్‌ను మంత్రి లోకేష్ మంగళగిరి శాలువాతో సత్కరించారు. ప్రతిపక్షంలో ఉండగా శాసనమండలిలో ప్రజాసమస్యలపై కలిసి పోరాడిన సందర్భాన్ని ఇద్దరు నేతలు నెమరు వేసుకున్నారు. మృదు స్వభావిగా పేరున్న మాధవ్‌కు రాష్ట్ర సమస్యలపై సంపూర్ణమైన అవగాహన ఉంది.. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం కలిసి పని చేద్దామని లోకేష్ అన్నారు.

# మహిళల పట్ల వైసీపీ తీరు సిగ్గుచేటు

- ప్రసన్న వ్యాఖ్యలు ఆ పార్టీ వైఖరిని బయటపెట్టాయి
- ప్రశాంతిరెడ్డికి నారా భువనేశ్వరి సంఘీభావం



అమరావతి (చైతన్యరథం): కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తప్పుబట్టారు. మహిళల పట్ల వైసీపీ ద్వేషాన్ని ఆ వ్యాఖ్యలు బహిర్గతం చేశాయన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో భువనేశ్వరి పోస్ట్ చేశారు. ఆ పార్టీ మహిళా వ్యతిరేక మనస్తత్వాన్ని ప్రసన్న వ్యాఖ్యలు బహిర్గతం చేశాయన్నారు. మహిళల పట్ల వైసీపీ తీరు సిగ్గుచేటు.. సమాజంలో ఇలాంటి వ్యాఖ్యలకు స్థానం లేదు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి నా సంఘీభావం ప్రకటిస్తున్నా. ప్రశాంతిరెడ్డిపై చేసిన అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. మహిళల పట్ల అవమానకర పదాలు వారి విలువను తగ్గించలేవు. అనాది నుంచి మన సంస్కృతి, విలువలు మహిళల పట్ల గౌరవాన్ని నిలబెట్టాయి. మహిళల గౌరవాన్ని దెబ్బతీసే ఏ ప్రయత్నాన్నయినా ఖండించాల్సిందే. ప్రతి స్త్రీ గౌరవానికి మద్దతు ఇచ్చేందుకు ఐక్యంగా నిలబడతామని భువనేశ్వరి స్పష్టం చేశారు.

# ఐటీ ఉద్యోగాల పేరిట ఏజెంట్ల మోసం..

## థాయిలాండ్‌లో కష్టాల్లో ఏపీ యువకులు

- సురక్షితంగా తీసుకొస్తామని మంత్రి లోకేష్ భరోసా
- ఇలాంటి సంఘటనల నివారణకు ప్రభుత్వం చర్యలు
- ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశామని వెల్లడి
- వినియోగించుకోవాలని యువతకు సూచన

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రానికి చెందిన కొందరుయువకులు ఐటీ, డిజిటల్ ఉద్యోగాల పేరిటమోసపూరిత ఏజెంట్లవలలో చిక్కుకుని థాయిలాండ్ వెళ్లి దోపిడీకి గురవుతూ ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. వారితో మాట్లాడామని, వారిని సురక్షితంగా తిరిగి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మోసపూరిత ఏజెంట్ల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇలాంటి సంఘటనలను నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసిందన్నారు. ఉద్యోగావకాశాలను ధృవీకరించుకునేందుకు, అత్యవసర పరిస్థితుల్లో సమాచారం అందించేందుకు 91-863-2340678 నంబర్, వాట్సాప్ నంబర్ 85000 27678ను వినియోగించుకోవాలని సూచించారు. విదేశాల్లో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే మాత్రం సంకోచించకుండా OMCAP /NRTని సంప్రదించాలని మంత్రి లోకేష్ తెలిపారు. యువత భద్రతే తమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.

- బంగారుపాళ్యం పర్యటన రసాభాస
- వైసీపీ నేతల వికృత చేష్టలు
- ముందుగానే సిద్ధం చేసుకున్న మామిడి పండ్లను ట్రాక్టర్లతో తొక్కించి డ్రామా
- మార్కెట్‌కు తీసుకొస్తున్న పంటనూ ధ్వంసం చేసిన సైకోలు
- రప్పా రప్పా నరుకుతామని పోలీసులకు బెదిరింపులు
- రైతులతో మాట్లాడకుండానే వెనుదిరిగిన వైనం

# జగన్ ఫ్లాప్ షో!



బంగారుపాళ్యం (చైతన్యరథం): మామిడి రైతుల పరామర్శ పేరుతో జగన్‌రెడ్డి చేపట్టిన యాత్ర ఫ్లాఫ్ షోగా ముగిసింది. పోలీసులను రప్పా..రప్పా నరకండంటూ కార్యకర్తలను మాజీ ఎమ్మెల్యే ఒకరు ఉసిగొల్పగా, రెచ్చిపోయిన మూకలు ఆంక్షలను ధిక్కరించి మరీ దూసుకురావడం.. పథకం ప్రకారం ముందుగానే ట్రాక్టర్లలో సిద్ధం చేసుకున్న మామిడి పండ్లను జగన్ రాగానే రోడ్డుపై పారబోసి తొక్కించుకుంటూ వెళ్లడం.. రైతులు లేని మండీని పరిశీలించడం.. రైతులను పరామర్శించకుండానే విలేకరులతో మాట్లాడి జగన్ వెనుదిరగడం.. మొత్తం ఒక ప్రహసనంగా ముగిసింది. ఈ క్రమంలో సొంతపార్టీ నేతల తోటల్లో సేకరించిన మామిడి పండ్లతో పాటు, అమ్ముకునేందుకు వచ్చిన రైతుల పంటను కూడా వైసీపీ మూకలు రోడ్డుపాలు చేయటం దురదృష్టకరం. మార్కెట్‌కు తీసుకొస్తున్న తమ పంటను దౌర్జన్యంగా గుంజుకుని ట్రాక్టర్లతో తొక్కించారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పక్క ప్రభుత్వం తమను ఆదుకుంటుండగా ఈ పరామర్శలేమిటని రైతులు బాహాటంగానే అభ్యంతరం చెబుతుంటే.. పరోపక్క రైతులు లేకుండా, కేవలం వైసీపీ కార్యకర్తలతో జగన్ హల్‌చల్ చేశారు. చివరికి జగన్ పరామర్శించింది ఎవరిని అని సామాన్య జనం చర్చించుకుంటున్నారు.

ప్రభుత్వం తీసుకున్న చర్యలతో మామిడి కొనుగోళ్లు సాఫీగా జరుగుతుంటే.. ఏం చేయాలో అర్థం కాక వైసీపీ నేతలు వికృత చేష్టలకు దిగారు. తోతాపురి మామిడితో ఓ భారీ డ్రామాకు ప్లాన్ చేసుకున్నారు. తమను ఎవరూ పట్టించుకోలేదని అని జగన్‌కు రైతులు చెప్పినట్లుగా చిత్రీకరించడానికి నానా తంటాలు పడ్డారు. కానీ అది మొత్తం చివరికి అట్టర్ ఫ్లాఫ్ అయింది. జగన్ వచ్చాక ఆయన ముందే రోడ్డు మీద మామిడి పండ్లను పోయాలని స్క్రిప్ట్ రాసుకున్నారు. కానీ అదో పెద్ద ప్రహసనంగా జరిగింది. డ్రోన్ కెమేరాల కంటికి చిక్కి వైసీపీ నేతల నీచ రాజకీయం మొత్తం బయటపడింది. ఏ ఏ ట్రాక్టర్లలో, ఎవరెవరు ఆ దారిలో పంటతో సిద్దంగా ఉండాలి, ఎవరు ఎక్కడ పంటను పారబోయాలి అనే విషయంలో ఒకరోజు ముందే వైసీపీ కార్యకర్తలు, నేతలకు బాధ్యతల అప్పగించారు. అందులో భాగంగా మంగళవారమే మామిడి పండ్ల ట్రాక్టర్లను సిద్దంగా ఉంచి, జగన్ వచ్చే సమయంలో రోడ్డుపై పారబోసి ట్రాక్టర్లతో తొక్కించుకుంటూ వెళ్లారు. తమను ఆదుకోవాలంటూ రైతుల్లాగా కార్యకర్తలే నినాదాలు చేశారు. వైసీపీ సైకో చర్యలపై రైతుల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వం కిలోకు రూ. 4 చొప్పున అదనపు సాయం అందిస్తుంటే మార్కెట్‌లో అమ్ముకోవాల్సిన మామిడి పండ్లను ఈ విధంగా ట్రాక్టర్లతో తొక్కించటమేమిటని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పరమర్శా.. ఈవెంట్ పాలిటిక్సా అని రైతులు మండిపడుతున్నారు.

ఐదేళ్లలో ఈ జిల్లాల్లో టమాటా, మామిడి రైతులు ఎంత నష్టపోయినా పైసా విదల్చడానికి జగన్‌కు మనసురాలేదు. రైతుల దగ్గర కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు కూడా మింగేసి చెప్పులు అరిగేలా తిప్పించుకొన్న క్రూరుడు. అమరావతి అన్నదాతలను హింసించిన కర్కోటకుడు. నేడు మొసలి కన్నీరు కార్చుతూ వచ్చి, వికృత చేష్టలతో మరింత అసహ్యాన్ని మూటగట్టుకున్నాడు.

## వైసీపీ కార్యకర్తల ఘర్షణ

జగన్మోహన్ రెడ్డి పర్యటనలో వైసీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బంగారుపాళ్యం మామిడి మార్కెట్ సమీపంలో జరిగిన ఈ ఘటన, వైసీపీ వర్గీయుల మధ్య అంతర్గత కుమ్ములాటలను మరోసారి బట్టబయలు చేసింది. వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మద్యం, మరో ఎర్రచందనం స్మగ్లర్ చిత్తూరు నుండి పంపిన కుష్కా పంపిణీలో కార్యకర్తల మధ్య తీవ్ర గొడవ జరిగినట్లు సమాచారం. మద్యం పంపిణీ నేపథ్యంలో తలెత్తిన వివాదంలో వైసీపీ కార్యకర్తలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణలో ఒక కార్యకర్త తలకు తీవ్ర గాయమైంది. పరిస్థితిని గమనించిన బంగారుపాళ్యం ఎస్‌ఐ వెంటనే స్పందించి, తన కర్చీఫ్‌తో గాయపడిన కార్యకర్తకు కట్టుకట్టి కుర్చీలో కూర్చోబెట్టారు. అనంతరం పోలీసులు అంబులెన్స్‌లో అతడిని ఆసుపత్రికి తరలించారు. వైసీపీ మూకల ప్రవర్తనతో రైతులు, స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

ఈ ఘటనతో సంబంధం లేకుండా, జగన్ కారులోంచి దిగి సీఎం సీఎం అని నినాదాలు చేయించుకోవడానికి ప్రయత్నించగా, అనుమతించిన మేరకు మార్కెట్ యార్డుకు వెళ్లాలని పోలీసులు సూచించారు. అయితే, బలప్రదర్శనలో భాగంగా కొందరు వైసీపీ కార్యకర్తలు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేయడం గమనార్హం. మద్యం మత్తులో ఉన్న వైసీపీ కార్యకర్తలు, తమ నేత మామిడి రైతుల దగ్గరకు ఓదార్చడానికి వెళ్తున్నాడన్న విషయాన్ని సైతం మరిచిపోయి ఉన్మాదంగా ప్రవర్తించారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

## ఆంక్షల ఉల్లంఘన

జగన్ రాక ముందు కొంత మంది రౌడీలను తీసుకు వచ్చి అలజడి సృష్టించేందుకు ప్రయత్నించారు. పోలీసుల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ వైసీపీ మూకలు మార్కెట్‌యార్డ్ ప్రాంగణంలోకి దూసుకొచ్చారు. పోలీసుల్ని రప్పా రప్పా నరకుతామని బెదిరించారు. నినాదాలు చేసారు. పోలీసుల అంక్షలను పట్టించుకోలేదు. జగన్ రాగానే వందలాది మంది కార్యకర్తలు బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్‌లోకి దూరిపోయారు. అక్కడ రైతులెవరూ లేకపోయినా జగన్ రెడ్డి మాత్రం తన చుట్టూ తోపులాట జరిగేలా చూసుకున్నారు. ఆ తోపులాటలోనే తోతాపురి మామిడి కాయల మద్దతు ధర గురించి ఆవేశపడి.. తమ హయాంలో తిరుగులేని విధంగా ధరలు అందాయని చెప్పుకుని.. చేయగలిగినన్ని ఆరోపణలు చేసి వెళ్లిపోయారు. ఈ ఈవెంట్ కోసం జన సమీకరణ చేసి చాలా మంది భారీగా ఖర్చు పెట్టుకున్నారు కానీ.. అనుకున్న ఎఫెక్ట్ మాత్రం రాలేదు. అదంతా డ్రామా అని చూసే వాళ్లందరికీ అర్థమైపోయేలా ఈవెంట్ నిర్వహించారు. హెలిప్యాడ్ వద్ద 30 మంది, బంగారుపాళ్యం మార్కెట్ యార్డులో జగన్ మాట్లాడేందుకు 500 మందికి పోలీసులు అనుమతి ఇచ్చారు. రోడ్లు, ర్యాలీల నిర్వహణకు అనుమతివ్వలేదు. అయినా, వందలాది మంది హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. బైక్లు, కార్లకు ఇంధనం ఉచితంగా ఇచ్చి జన సమీకరణకు వైసీపీ నేతలు యత్నించారు. జనసమీకరణకు యత్నించిన 370 మందికి ఇప్పటికే పోలీసులు నోటీసులు జారీ చేశారు.

## ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై దాడి

జగన్ పర్యటనలో వైసీపీ కార్యకర్తలు దౌర్జన్యానికి దిగారు. జగన్ అక్కడి రైతులతో మాట్లాడే ఫొటోలను తీస్తున్న ఆంధ్రజ్యోతి చిత్తూరు డిప్యూటీ చీఫ్ ఫోటోగ్రాఫర్ శివ కుమార్‌పై దాడి చేశారు. సుమారు పది మంది చుట్టు ముట్టి అతడి చొక్కా చించేసి మరీ విచక్షణారహితంగా కొట్టారు. ఉదయం నుంచీ తీసిన ప్రోగ్రాం ఫోటోలు ఉండే మెమరీ కార్డు లాక్కున్నారు. మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి సైగ చేయడంతో దాడులకు తెగబడ్డారు. చిత్తూరు వైసీపీ ఇన్‌ఛార్జి విజయానంద రెడ్డి చూస్తుండగానే ఈ దాడి జరిగింది.

ఏదేమైనా వేలాదిమందితో దండయాత్రలు చేస్తూ ప్రభుత్వాన్ని, పోలీసులను ఇబ్బంది పెడుతూ, ప్రజలను భయపెట్టి రాజకీయంగా పైచేయి సాధించాలనుకోవడం జగన్ సైకో మనస్తత్వానికి అద్దం పడుతోంది. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే శాసనసభకు వచ్చి ప్రభుత్వాన్ని నిలదీయవచ్చు. కానీ బలప్రదర్శనలతో ప్రభుత్వాన్ని, పోలీసులను బెదిరించాలని చూడటం మూర్ఖత్వానికి పరాకాష్ట.





తన పంట మొత్తం తొక్కించేశారని రైతు ఆవేదన

# పరామర్శల పేరుతో విధ్వంసకర ర్యాలీలు

- పక్కా ప్రణాళికతోనే జగన్ పర్యటనలు
- శాంతిభద్రతలకు సమస్య సృష్టించే కుట్ర
- ఐదారు జిల్లాల నుంచి జనాలను తరలించడం ఎందుకు
- మామిడి పండ్లు ముందే సేకరించి, జగన్ రాగానే రోడ్లపై పోశారు
- పోలీసులను రప్పా..రప్పా నరకమంటారా
- జగన్ బంగారుపాళ్యం పర్యటనపై మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజం



అమరావతి (చైతన్యరథం): రైతుల పరామర్శ పేరుతో వైసీపీ అధినేత జగన్ రెడ్డి విధ్వంసకర ర్యాలీలు చేపడుతున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. జగన్ చేపడుతున్న పర్యటనలపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన జగన్‌కు లేదని, కేవలం రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకే పథకం ప్రకారం యాత్రలు చేస్తున్నారని ఆరోపించారు. బుధవారం కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. జగన్ పర్యటనలు సినిమా సెట్టింగ్‌లా ఉన్నాయని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. పరామర్శకు వెళ్తే రైతులను కలిసి మాట్లాడాలి కానీ, ఐదారు జిల్లాల నుంచి జనాన్ని తరలించడం ఎందుకు? ముందుగా వేసుకున్న పథకం ప్రకారమే రోడ్లపై మామిడి పండ్లను పారబోశారు. ఇది క్రిమినల్ మైండ్‌తో చేసే పని అని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి చర్యలతో సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. తోతాపురి మామిడి రైతుల సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించిందని అచ్చెన్నాయుడు తెలిపారు.

**ఆదుకున్న ప్రభుత్వం**

మామిడి రైతుల ఇబ్బందులను ముందుగానే గుర్తించి, వాటి పరిష్కారానికి ఎంతో ముందుగానే చర్యలు తీసుకున్న దాఖలాలు గతంలో ఎప్పుడూ లేవు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో వస్తున్న మార్పులను ముందుగానే పసిగట్టి తోతాపురి మామిడి రైతులను ఆదుకునేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాం. అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని తోతాపురి మామిడి రైతులను ఆదుకునేందుకు చర్యలు ఎప్పుడో ప్రారంభించాం. ఆయా జిల్లాల్లో గత ఐదేళ్లలో సగటున 2.5 లక్షల మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడి పండ్లు దిగుబడి కాగా, ఈ ఏడాది 6.5 లక్షల మెట్రిక్ టన్నుల మేర దిగుబడి వచ్చింది. ఫలితంగా ధరలు తగ్గాయి. ఇటువంటి తరుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందిస్తూ రెండు మాసాల క్రితమే సంబంధిత జిల్లా అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కిలో తోతాపురి మామిడిని రూ.12కు కొనాలని నిర్ణయించారు. గత ఏడాది పల్ప్ కంపెనీల వద్ద పెద్ద ఎత్తున నిల్వ ఉండటం వల్ల ఆయా కంపెనీలు ముందుకురాకపోయినప్పటికీ కిలో రూ.8కు మామిడి కొనాలని ఆయా పరిశ్రమలను ఒప్పించాం. ప్రభుత్వం తరపున కిలోకు రూ.4 అదనంగా సాయం చేస్తామన్నాం. ఫలితంగా ఇప్పటికే అన్నమయ్య జిల్లాలో 99 శాతం, తిరుపతి జిల్లాలో 98 శాతం, చిత్తూరు జిల్లాలో 80 శాతం పంట కొనుగోలు చేశాం.. ఇంకా కొంటున్నాం. కిలో రూ.4 చొప్పున అదనపు సాయం ఇచ్చేందుకు రూ.260 కోట్లు అవుతుందని అంచనా వేశాం. కేంద్రాన్ని సాయం అడగకుండానే మామిడి రైతులను ఆదుకున్నాం. రైతు కష్టాన్ని చూసి మేం వెంటనే స్పందించాం. 2014-2019 హయాంలో మామిడి రైతులకు కిలోకు రూ. 2.50 అదనంగా అందచేసామని, ఈ ఏడాది కూడా ప్రభుత్వం అంతే ఇస్తుందని అందరూ భావించారని, కానీ అనూహ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేజీకి 4 రూపాయలు అదనంగా అందచేయాలని నిర్ణయించడం పట్ల రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రూ.300 కోట్లు కేటాయించి పొగాకు రైతులను ఆదుకున్నాం, కోకో, బర్లీ పొగాకు రైతులను ఆదుకున్నాం, ఊహించని విధంగా సాయం చేశారని మామిడి రైతులు కూడా సంతోషిస్తున్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకుంటున్న తర్వాత కూడా జగన్ పర్యటనలు చేయడం వెనుక దురుద్దేశం ఉందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేయాలన్నదే ఆయన లక్ష్యంగా కనిపిస్తోందని విమర్శించారు. జగన్ రెడ్డి ఆత్మ-పరమాత్మ అయినటువంటి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పల్ప్ ఫ్యాక్టరీలు ఉన్నాయని, ఆయన కిలో రూ.12 చొప్పున మామిడి పంట కొని రైతులను ఆదుకోవచ్చు కదా.. జగన్ రెడ్డి ఆయన చేత కొనిపించగలడా అని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

**ముందస్తు పథకం ప్రకారమే..**

చిత్తూరు జిల్లా వైసీపీ సెక్రటరీ ప్రకాష్ రెడ్డి అనే వ్యక్తికి 25 ఎకరాల మామిడి తోట ఉంది. ఇప్పటికే దిగుబడి మొత్తాన్ని కిలో రూ.12 రూపాయల చొప్పున అమ్ముకున్నాడు. ముందుగానే ప్లాన్ వేసుకున్న ప్రకారం తింబోజిపాలెం గ్రామానికి చెందిన శేఖర్ రెడ్డి అనే వ్యక్తికి చెందిన ఐదు ట్రాక్టర్లతో మామిడి పండ్లను సేకరించి రోడ్డు పక్కన ఉన్న ప్రకాష్ రెడ్డి తోటలో వాటిని సిద్ధంగా ఉంచారు. ముందుకెళ్లిన జగన్ కారు వెనక్కి రావడం.. పక్కకు రావడం.. అంతా పథకం ప్రకారమే పక్కాగా చేశారు, ఆయన కారు అక్కడకు రాగానే ట్రాక్టర్లలో ముందే సిద్ధంగా ఉంచిన మామిడి పండ్లను తెచ్చి రోడ్డుపై పారబోసి విచక్షణారహితంగా తొక్కుకుంటూ వెళ్లారు. మామిడిని ముందే తోటలోకి చేరవేసి జగన్ వచ్చినప్పుడు ఇలా చేశారు. జగన్ పర్యటనలో అవాంఛనీయ ఘటనలు జరుగుతాయన్న ముందుచూపుతోనే డ్రోన్ కెమెరాలను ఉపయోగించామని, అందులో భాగంగానే ట్రాక్టర్ల ఉదంతం బయట పడిందన్నారు. క్రిమినల్ మైండ్‌తోనే ఇలాంటి పనులు చేస్తున్నారు, రాజకీయాల ముసుగులో వీరు చేసే పనులను ప్రజలు గమనించాలి. ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన జగన్.. మామిడి పండ్లను రోడ్ పై పోసి, తొక్కుకుంటూ వెళుతుంటే కనీస బాధ్యత లేకుండా చూస్తూ రాక్షసానందం పొందారని మంత్రి అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.

**పోలీసుల పట్ల గౌరవం లేకుండా వ్యవహరించారు**

జగన్ రెడ్డి పర్యటనకు సంబంధించి ఆంక్షలు విధించిన పోలీసుల పట్ల వైసీపీ నేతలు, కార్యకర్తలు దురుసుగా వ్యవహరించడం చాలా బాధాకరమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ముకుమ్మడిగా వస్తున్న వైసీపీ అభిమానులను అదుపు చేస్తున్న డీఎస్పీ స్థాయి అధికారి చేయిని రప్పా..... రప్పా... నరకండి అంటూ కార్యకర్తలను వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఆదేశించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. వైసీపీ కార్యకర్త ర్యాలీలో వెళ్తుంటే కిందపడిపోయి తలకు గాయాలయ్యాయని, పోలీసులు లాఠీ ఛార్జి చేసారంటూ అవాస్తవాలు ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. రైతులను ప్రభుత్వం ఆదుకున్నాక పథకం ప్రకారం రాద్ధాంతం చేస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కల్పించే విధంగా మాజీ ముఖ్యమంత్రి చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో పర్యటించారు. రైతుల సమస్య పరిష్కరించాలనే ఆలోచన ఆయనకు లేదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలనేదే ఆయన ఉద్దేశం. హెలిప్యాడ్ నుంచి పర్యటన చేసే స్థలం వద్దకు ర్యాలీగా వచ్చారు, హెలిప్యాడ్ వద్దకు 30 మందికి అనుమతిస్తే 300 మంది వచ్చారు, ముందుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారమే ర్యాలీలు జరిపారు. పోలీసులు, విలేకరులపైన దాడులకు దిగారు.

**పక్కా ప్లాన్ ప్రకారమే: మంత్రి నాదెండ్ల**

రాష్ట్రంలో కృత్రిమంగా సమస్యలను సృష్టిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలనే దురుద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి ప్రవర్తిస్తున్నారని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. పక్కా ప్లాన్‌తో మామిడి ట్రాక్టర్ల లోడ్లను కింద పారబోశారు, మొన్న మనుషులను తొక్కేశారు. ఈరోజు మామిడిని తొక్కేసారు. డీఎస్పీని కింద పడేసి తొక్కేశారు. వారి పార్టీకి చెందిన దేవేంద్ర అనే అడ్వకేట్ ఆధ్వర్యంలో ఎంతో ప్లాన్‌తో ఇదంతా చేసారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సమస్య ఉందని చూపించడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల్లో భయాందోళనలు సృష్టించాలని దుర్మార్గమైన రాజకీయ ఆలోచనతో రైతులను రెచ్చగొట్టాలనే దురుద్దేశంతో ఇదంతా చేస్తున్నారు. గతంలో మేము పరామర్శకు వెళితే నిర్బంధించారు. అప్పట్లో హార్సీ హిల్స్‌లో రైతులను కలవనివ్వకుండా పవన్ కళ్యాణ్‌ని ఆపేసి రచ్చ చేశారని మంత్రి నాదెండ్ల గుర్తుచేశారు.

**నాయకుడి బాటలోనే సైకోలుగా వైసీపీ కార్యకర్తలు: మంత్రి అనగాని**

రైతుల పరామర్శ పేరిట జగన్ రెడ్డి ఈవెంట్ పొలిటిక్స్ చేస్తున్నాడని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మండిపడ్డారు. శవాల మీద, రక్తపు పునాదుల మీద ఏర్పడిన పార్టీ వారిది. నాయకుడు సైకో అవ్వడం వల్ల కార్యకర్తలు అందరూ సైకోలుగా ప్రవర్తిస్తున్నారు. ఇటు వంటి ప్రవర్తనను మా ప్రభుత్వం సహించదు. ఇకనైనా ఇటు వంటి అల్లర్లు మానుకోవాలి. గతంలో నాలుగు పర్యటనలు చేసి ఎంతో మందిని చంపేశారు. జనాన్ని రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారు. గతంలో అమరావతిని నాశనం చేసాడు. ఇప్పుడు శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తూ రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని మంత్రి సత్యప్రసాద్ ధ్వజమెత్తారు.

# బియ్యం ఎగుమతులకు సహకారం

- మార్గదర్శకాలు పాటిస్తూ చేసుకోవచ్చు
- అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతాం
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రం నుంచి ఇతర దేశాలకు బియ్యం ఎగుమతులకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని పౌరసరఫరా ల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఎగుమతిదారులు ప్రభు త్వ మార్గదర్శకాలను పాటిస్తూ సులభంగా ఎగుమతులు చేసుకోవ చ్చని సూచించారు. సచివాలయం రెండో బ్లాక్‌లోని తన చాంబర్ లో బుధవారం కాకినాడ, విశాఖపట్నం, నెల్లూరు జిల్లాల జాయిం ట్ కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నుంచి బయటకు వెళ్లే బియ్యం సరఫరాలో పీడీఎస్(సబ్సిడీ) బియ్యం కలిపే ప్రసక్తే లేకుండా కఠినంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే నమోదవుతున్న 6ఏ కేసుల తో పాటు పీడీ యాక్ట్, బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు కూడా నమో దు చేయాలని స్పష్టం చేశారు. విశాఖపట్నం, కాకినాడ, నెల్లూరు పోర్టు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24/7 సిబ్బందితో తనిఖీలు చేపట్టాలని, అవసరమైతే చెక్‌పోస్టులు పెంచాలని సూచిం చారు. కాకినాడ పోర్ట్ వద్ద పీడీఎస్ బియ్యం నియంత్రణ బాగా జరుగుతుందని, విశాఖ, నెల్లూరు పోర్ట్ ప్రాంతాలను కూడా మరిం త పటిష్టం చేయాలని సూచించారు. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు మరింత ముమ్మరం చేయాలని అధికారు లకు ఆదేశించారు. జాతీయ రహదారులపై కూడా అవసరమయ్యే చోట చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. బియ్యం అక్రమ రవాణాకు సంబంధించి ఇప్పటివరకు అనేక కేసులు నమో దు చేయడం జరిగిందని తెలిపారు. కాకినాడ జిల్లాలో మొత్తం 85 కేసులు నమోదు కాగా అందులో 21 కేసులు పోర్ట్ ఏరియాలో, విశాఖపట్నం జిల్లాలో 92 కేసులు నమోదు కాగా అందులో తొమ్మిది పోర్ట్ ప్రాంతం, నెల్లూరు జిల్లాలో 62 కేసులు నమోదు కాగా అందులో ఆరు కేసులు కృష్ణపట్నం పోర్టుకు సంబంధించినవిగా తెలిపారు.

# ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్ల పరిశీలన



- బడ్జెట్ సమావేశాల్లోపు పూర్తి చేయాలి
- ప్రాంగణంలో సౌకర్యాలు కల్పించాలి
- స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు
- వచ్చే మార్చికి సిద్ధమవుతాయన్న అధికారులు

అమరావతి (చైతన్యరథం): స్పీకర్ చింతకాయల అయ్యన్నపా త్రుడు బుధవారం రాజధాని అమరావతిలో నిర్మాణంలో ఉన్న ఎమ్మెల్యే/ఎమ్మెల్సీ క్వార్టర్ల సముదాయాన్ని సందర్శించి నిర్మాణ పనుల్లో ప్రగతిని సమీక్షించారు. సీఆర్డీఏ అధికారులు, నిర్మాణ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి ప్రాజెక్టు వివరాలు తెలుసుకున్నా రు. మొత్తం 12 టవర్లలో రూపుదిద్దుకుంటున్న 288 ఎమ్మెల్యే /ఎమ్మెల్సీ క్వార్టర్లు ఈ డిసెంబరుకల్లా దాదాపు సిద్ధం అవుతాయని సీఆర్డీఏ అధికారులు చెప్పారు. 35 మంత్రుల క్వార్టర్లు, సభాపతు ల క్వార్టర్లు వచ్చే మార్చికల్లా సిద్ధం అవుతాయని వివరించారు. నాణ్యతతో వేగంగా పనులు పూర్తి చేయాలని స్పీకర్ వారికి సూచించారు. ప్రధానమైన పనులు ఒక కొలిక్కి రాగానే ప్రాంగణం అంతా విస్తృతంగా చెట్లు నాటాలని, శాసనసభ్యులను కలవడానికి భారీ సంఖ్యలో వచ్చే సందర్శకుల కోసం సదుపాయాలు కల్పిం చాలని, క్యాంటీన్ ఏర్పాటు చేయాలని సూచించారు. క్లబ్‌లో సభ్యు ల కోసం, వారి కుటుంబసభ్యుల కోసం జిమ్, స్విమ్మింగ్ పూల్ తదితర సదుపాయాలు కూడా కల్పించాలని సూచించారు. రాబో యే బడ్జెట్ సమావేశాలకంటే ముందే ఎమ్మెల్యే/ఎమ్మెల్సీ క్వార్టర్లలో గృహ ప్రవేశాలు జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా అధికారులు, ఇంజనీర్లకు పలు సూచనలు చేశారు. నీటి వ్యర్థాలను శుద్ధి చేసేందుకు సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు (ఎస్టీపీలు) ఏర్పాటు చేసి వాడిన నీటిని శుద్ధి వేసి ప్రాంగణంలోని ఉద్యాన వనం పెంపుదలకు ఉపయోగించాలని సూచించారు. అలాగే విశాలమైన ఎమ్మెల్యే/ఎమ్మెల్సీ క్వార్టర్ల ప్రాంగణంలో సౌర శక్తిని సద్విని యోగం చేసుకోవడానికి సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేయాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భజలాల స్థాయిని పెంచేందుకు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ సదుపాయాన్ని కూడా ఏర్పాటు వేయా లని సూచించారు. నూతన రాజధాని సముదాయం అభివృద్ధి చెందుతున్న తీరు చూస్తే ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధాని నిర్మించాలన్న సీఎం చంద్రబాబు కల సాకారం అయ్యే రోజు ఎంతో దూరంలో లేదన్న అభిప్రాయం కలుగుతోందని అన్నారు. ఎంతో ముందు చూపుతో ముఖ్యమంత్రి రూపొందించిన ప్రణాళిక ప్రకారం నిర్మాణాలు జరుగుతున్నాయని, నియోజకవర్గాల పునర్వి భజన తర్వాత సీట్ల సంఖ్య పెరిగినా ఎమ్మెల్యే/ఎమ్మెల్సీ క్వార్టర్లకు కొరత ఉండదని పేర్కొన్నారు. అంతకుముందు ప్రస్తుత శాసనసభ ప్రాంగణంలోని ఎనెక్స్ భవనాన్ని కూడా సందర్శించారు. తుది దశలో ఉన్న నిర్మాణ పనులను సమీక్షించారు. ప్రభుత్వ విప్‌ల కోసం రూపొందిస్తున్న గదులను చూసి సూచనలు, సలహాలు ఇచ్చారు. మీడియా సెంటర్ ఆధునికీకరణకు, క్యాంటీన్ నిర్మాణా నికి ప్రాధాన్యతను ఇచ్చి పనులను వేగవంతం చేయాలని, శాసన సభ సమావేశాలు ఆరంభం అయ్యేలోగా అన్నీ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట శాసన వ్యవస్థ సెక్రటరీ-జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, పలువులు శాసనసభ అధికారులు, సీఆర్డీఏ ఇంజనీర్లు ఉన్నారు.

# కార్మికుల పనిదినాలపై ఆరోపణలు అవాస్తవం

- వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- వైసీపీ ప్రచారాన్ని ఖండించిన మంత్రి వాసంశెట్టి



అమరావతి (చైతన్యరథం): ఫ్యాక్టరీల చట్టంలోని సెక్షన్ 54, 55, 56, 59, 64, 65లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణలపై వైసీపీ నేతలు దుష్ప్రచారాన్ని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఖండించారు. "కార్మికులపై సవరణ కత్తి" వంటి వార్తలు పూర్తిగా అవాస్తవమైనవని, తప్పుదోవ పట్టించే లా ఉన్నాయని తెలిపారు. ఈ సవరణల ద్వారా ఫ్యాక్టరీల నిర్వహణ సౌలభ్యం పెరగడమే కాకుండా కార్మి కుల హక్కులు, ఆరోగ్యం, భద్రత, ఆదాయ భద్రత కూడా మరింత మెరుగ వుతాయని తెలి పారు. వారానికి 48 గంటల గరిష్ఠ పని పరిమితి, అదనపు సమ యం సహా 60గంటల పరిమితి యధాతథంగా కొనసాగుతుం దని స్పష్టం చేశారు.

**ప్రధాన ప్రతిపాదిత మార్పులివే**

– రోజువారీ గరిష్ఠ పని గంటలు 9 నుంచి 10కి (వారానికి 48 గంటలు యథాతథం) – విశ్రాంతి విరామం 6 గంటల తర్వాత 30 నిమిషాలు – స్ప్రెడ్ ఓవర్ 10.5 గంటల నుంచి 12 గంటలకు పెంపు – ఓవర్ టైమ్ పరిమితి త్రైమాసికానికి 50/75 గంటల నుంచి 144 గంటలకు పెంపు (రెట్టింపు వేతనం వర్తిం చును) వంటి సవరణలు ప్రతిపాదించారు. అయితే వైసీపీ నేతలు వాటిపై దుష్ప్రచారం చేయిస్తున్నారని మంత్రి ఖండించారు. ఈ మార్పులు కార్మికుల ఆదాయంలో వృద్ధి, పని జీవితం సమ తు ల్యత, మరింత విశ్రాంతి దినాల అవకాశాలు వంటి ప్రయోజనా లు కలిగిస్తాయని వివరించారు. ఏ దశలోనూ కార్మికుల హక్కుల ను హరించే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం కోసం, కార్మికుల పక్షాన కూటమి ప్రభుత్వం ఎప్పుడు కట్టుబట్టి ఉందని, కార్మికులకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఈఎస్ఐ వైద్యశాలల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నాం, ఇప్ప టికే రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఈఎస్ఐ ఆసుపత్రులు కట్టించి నట్లు తెలిపారు. మహిళలకు భద్రత విషయంలో పనిచేసే ప్రాంతం నుంచి ట్రాన్స్‌పోర్ట్ ద్వారా సురక్షితంగా గమ్య స్థానాలకు చేర వేసే విధంగా యాజమాన్యం ద్వారా ప్రభుత్వం చర్యలు చేపడు తుంది. కార్మికుల పిల్లలకు పీ4 ద్వారా ఉన్నత విద్యకు తోడ్పాటు అందించటం జరుగుతుందని వివరించారు.

# కుమారుడిని గడ్డి మందు ఇచ్చి చంపేశారు

- మూడెకరాల భూమిని రాయించుకున్నాడు
- వైసీపీ నేత జక్కంపూడి రాజా బాధితురాలి ఫిర్యాదు
- పిన్నెల్లి సోదరుల అండతో అనుచరుల భూ కబ్జా
- ఎస్టీ మహిళపై బద్వేల్ వైసీపీ నేతల లైంగిక వేధింపులు
- ప్రజావినతుల కార్యక్రమానికి తరలివచ్చిన అర్జీదారులు



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రజావినతుల్లో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వ రరావు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి అర్జీలు స్వీక రించారు. వైసీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తన కుమారుడు బాలకృష్ణకు దౌర్జన్యంగా గడ్డి మందు ఇచ్చి మూడెకరా ల పొలం రాయించుకుని చంపేశాడని తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామానికి చెందిన మార్పు విజయలక్ష్మి ఫిర్యాదు చేసింది. వారికి కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

తన భర్త జక్కా ఏడుకొండలు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే సమయంలో 81 సెంట్లు కొనుగోలు చేయగా పిన్నెల్లి సోదరుల అండతో కబ్జా చేశారని పల్నాడు జిల్లా దుర్గి మండలం దుర్గి గ్రామానికి చెందిన జె.శ్రీదేవి ఫిర్యాదు చేసింది. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట రామిరెడ్డి అండతో తన భర్తతో కలిసి గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన ఆవుల చెన్నయ్య కుటుంబసభ్యుల పేరుతో తమ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తెలిపింది. ప్రశ్నించిన తనను, తన భర్తను తీవ్రంగా కొట్టారని.. న్యాయం చేయాలని కోరారు.

గత ప్రభుత్వంలో మదనపల్లె ఎమ్మెల్యే, బద్వేల్ ఎమ్మెల్యే, కడప మేయర్, కర్నూలు యువజన నాయకుల అండతో డాక్టర్ చిన్నిక్రిష్ణ అనే వ్యక్తి నన్ను రెండో వివాహం చేసుకుని 12 ఏళ్లు కాపురం చేసి మొదటి భార్యతో కలిసి మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని కడప జిల్లాకు చెందిన భన్నాత్ చిన్నమ్మ ఫిర్యాదు చేసింది. వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చింది.

తన పేరుపై ఉన్న భూమిని మన్నెం శ్రీనివాసులు అనే వ్యక్తి కబ్జా చేసి దాడికి పాల్పడ్డాడని నెల్లూరు జిల్లా సైదాపురం మండ లం మర్లపూడి గ్రామానికి చెందిన మోత శ్రీనివాస వరప్రసాద్ తెలిపారు. అధికారులను సంప్రదించినా ఫలితం లేకుండా పోయిందని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

తన కుమార్తె వివాహ నిమిత్తం బ్యాంకులో తీసుకున్న రుణానికి సంబంధించి బ్యాంక్ అధికారులు ఇబ్బంది పెడుతున్నా రని విజయవాడ బావాజిపేటకు చెందిన విభిన్న ప్రతిభావంతుడు మురునూం వీరవెంకట సత్యనారాయణమూర్తి తెలిపారు. వారి నుంచి రక్షణ కల్పించాలని కోరారు.

2014-19లో తన జీవనోపాధి కోసం విజయవాడ ఆర్టీసీ బస్టాండ్‌లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు టీ స్టాల్ మంజూరు చేయగా వైసీపీ ప్రభుత్వంలో ఆ స్టాల్ తొలగించి ఇబ్బంది పెట్టా రని విజయవాడకు చెందిన దివ్యాంగుడు శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ టీ స్టాల్ తనకు వచ్చే విధంగా చూడాలని నాయకులను కోరారు.

బి.పి.రాచపల్లి క్వారీలో ఎన్నో ఏళ్ల నుంచి కంకర రాయి తీసుకుని జీవనం సాగిస్తున్న తమను ఇప్పుడు వైసీపీ నాయకులు పని వదిలేసి వెళ్లమని బెదిరిస్తున్నారని అన్నమయ్య జిల్లా ఓబు లవారిపల్లె మండలం నాగరం వడ్డిపల్లి గ్రామానికి చెందిన వై.చంగల్‌రాయుడు ఫిర్యాదు చేశారు. 40 కుటుంబాలను బెదిరిస్తున్నారని, న్యాయం చేయాలని కోరారు.

తన తల్లి దేవరపల్లి తరుణ భారతి డబ్బుల నిమిత్తం దాసరి కాంతమ్మ అనే మహిళ వద్ద ఇంటి పట్టా తనఖా పెట్టి రూ.3,75,000 తీసుకుందని గుంటూరు జిల్లా తెనాలి మండ లం సంగం జాగర్లమూడి గ్రామానికి చెందిన కె.విజయ వెంకట నాగలక్ష్మి తెలిపింది. ఇవి సంవత్సరంలోపు చెల్లించాలని తన తల్లి, చెల్లి చేత వేలిముద్రలు తీసుకుని ఈ ఇంటి స్థలాన్ని కబ్జా చేశారని ఈ భూమిని విడిపించాలని వేడుకుంది.







# జగన్ పాలనలో.. నీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం

- గేట్లకు గ్రీజుకూడా పెట్టలేదు
- వరద జలాల సద్వినియోగం సీఎం చంద్రబాబు ధ్యేయం
- అప్పుల ఊబి నుంచి రాష్ట్రాన్ని బయటపడేస్తున్నారు
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు
- పవిత్ర సంగమం దగ్గర జలహారతి ఇచ్చిన మంత్రి



విజయవాడ (చైతన్యరథం): వెంటిలేటర్ మీద ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఐసీయూలోకి తీసుకొచ్చి కోలుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం అందిస్తూ మెరుగైన పాలన అందిస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా పోలవరం కుడి కాలువ ద్వారా కృష్ణా నదిలోకి వచ్చిన గోదావరి జలాలకు ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం దగ్గర బుధవారం మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి జలహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, జిల్లా అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గోదావరి నదిలో ప్రతి సంవత్సరం 3 వేల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలోకి పోతోందన్నారు. ఆ వరద నీటిని పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయ్యేలోగా కొంతమేర అయినా వినియోగించుకుని ఆ ఫలాలు రాష్ట్ర ప్రజలకు అందించాలనే ఆలోచనలో భాగంగానే నాడు చంద్రబాబు నాయుడు పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఐతే అప్పుడు 2014-19 లో ప్రతిపక్షంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీలో పట్టిసీమ కాదు, ఇది ఒట్టిసీమ అని ఏద్దేవా చేశారన్నారు. అలాంటి పట్టిసీమే కృష్ణా డెల్టాలో 13 లక్షల ఎకరాల స్థిరీకరణకు ఉపయోగపడిందని మంత్రి నిమ్మల తెలిపారు. పట్టిసీమ నుండి గోదావరి జలాలతో కృష్ణా డెల్టా అవసరాలు తీరుస్తూ, కృష్ణా నది ఎగువన శ్రీశైలం జలాలను రాయలసీమకు ఉపయోగించుకుంటున్నామన్నారు.

గతేడాది రాయలసీమలో ఏ రిజర్వాయర్‌లో చూసినా 90 నుండి 95 శాతం సామర్థ్యంతో నీటిని నిల్వ చేయగలిగామంటే అది సీఎం చంద్రబాబు ముందు చూపు, సమర్థ నీటి నిర్వహణ ద్వారానే సాధ్యమైందన్నారు. పట్టిసీమ ద్వారా 2014 -19 లో 263 టీఎంసీల గోదావరి జలాలు కృష్ణా నదిలోకి ఎత్తిపోశాము. ఇది శ్రీశైలం రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం కంటే కూడా ఎక్కువ. అదేవిధంగా ఇప్పటివరకు 428 టీఎంసీల నీటిని తరలించాం. ఇది నాగార్జున సాగర్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం కంటే ఎక్కువ అని వివరించారు. పట్టిసీమ వల్ల నాడు టీడీపీ ప్రభుత్వ హయాంలో 5 ఏళ్లలో కృష్ణా డెల్టాకు గోదారి జలాలు తరలించడం ద్వారా రూ.50 వేల కోట్ల ఆదాయం సాధించాం. కేవలం రూ.1300 కోట్లతో పట్టిసీమ ప్రాజెక్టు నిర్మిస్తే రూ.50 వేల కోట్ల సంపదను రాష్ట్రప్రభుత్వానికి అందించిందని స్పష్టం చేశారు. పట్టిసీమ కృష్ణా డెల్టాకు వరప్రదాయని అన్నారు. తద్వారా రాయలసీమను సైతం కరువు కాటకాల నుండి కాపాడిందని తెలిపారు.

### ఎత్తిపోతల పథకాలకు మోక్షం

పట్టిసీమతో పాటు రాష్ట్రంలోని అన్ని ఎత్తిపోతల పథకాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. గత టీడీపీ పాలనలో రాష్ట్రంలో 1040 ఎత్తిపోతల పథకాలు ఉంటే, వీటి ద్వారా 8 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించాం. తరువాత వైసీపీ పాలనలో 450 లిఫ్ట్ స్కీంలు మూతపడ్డాయి. దీంతో 4 లక్షల ఎకరాలకు నీరందని పరిస్థితి ఏర్పడింది. తిరిగి నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూతపడిన లిఫ్ట్ స్కీమ్స్ అన్నిటినీ బాగు చేసి 8 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు ప్రణాళికను సిద్ధం చేశాం. మూతపడిన లిఫ్ట్ స్కీమ్‌ల మరమ్మతులకు టెండర్లు పిలిచి, ఓ అండ్ ఎం కోసం కూడా టెండర్లు పిలచి రైతులకు భారం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నిమ్మల వివరించారు.

వరద ద్వారా వచ్చే ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలనే ఆలోచన సీఎం చంద్రబాబుది. ఒక ఏడాది వరదలు వచ్చినా, మరో ఏడాది వర్షాలు పడక పోయినా నిల్వ చేసుకున్న నీటిని వినియోగించుకోవాలని సూచించారన్నారు. ఈ వాటర్ మానేజ్మెంట్‌లో భాగంగానే పులిచింతల ప్రాజెక్ట్‌లో నేటికి కూడా ఇంకా 20 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గత ఏడాది కృష్ణా నదికి వచ్చిన వరద జలాలను 45 టీఎంసీల నీటిని నిల్వ చేసుకుని తద్వారా ఈ వేసవి సాగు, తాగు నీటి అవసరాలకు వినియోగించుకున్నాం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి పులిచింతల ప్రాజెక్ట్‌లో కేవలం అర టీఎంసీ నీరు మాత్రమే నిల్వ ఉందని మంత్రి నిమ్మల తెలిపారు. ఇక్కడే గత వైసీపీ ప్రభుత్వ పాలనా విధానానికి, కూటమి ప్రభుత్వం పాలనా విధానానికి తేడా తెలుస్తోందన్నారు.

### వైసీపీ హయాంలో కనీసం గ్రీజుకూడా పెట్టలేదు

5 ఏళ్ల వైసీపీ పాలనలో లిఫ్ట్ స్కీములకు, లాకులకు, షట్టర్లకు, డోర్లకు మరమ్మతుల మాట అటుంచి కనీసం గ్రీజు కూడా పెట్టలేదు. పులిచింతల గేటు కొట్టుకుపోయినా, గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోయినా, అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 20 గ్రామాలు నీట మునిగి, 42 మంది చనిపోయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వ లో వీటన్నిటినీ ప్రక్షాళన చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం హయాంలో చేసిన తప్పిదాలు, పాపాలు శాపాలుగా మారి వెంటాడుతున్నాయన్నారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా గేట్ల మరమ్మతులకు, నిర్వహణ పనులకు మొదటి సంవత్సరమే రూ.700 కోట్లు ఖర్చు చేశాం. ఐతే 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం మరమ్మతులకు, నిర్వహణ పనులకు కనీసం రూ.100 కోట్లు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. శ్రీశైలం ప్లంజ్ పుల్ దెబ్బతింటే రూ.14 కోట్లు కేటాయించి నష్ట నివారణకు అంచనాలు రూపొందిస్తున్నామని, అదేవిధంగా ఏప్రాన్, ఇతర రిపేర్లకు, ధవళేశ్వరం బ్యారేజ్ గేట్ల మరమ్మతులకు రూ.350 కోట్లు మంజూరు చేశామని మంత్రి నిమ్మల తెలిపారు.

### అభివృద్ధి, సంక్షేమంతో మెరుగైన పాలన

గత 25 ఏళ్లలో ఎప్పుడూ లేనివిధంగా జూలై మొదటి వారంలోనే శ్రీశైలంకు వరద పరవళ్లు తొక్కుతోంది. సీఎం చంద్రబాబు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టులు పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీరందించాలనేది సీఎం చంద్రబాబు ఆశయం. 2014లో రాష్ట్ర విభజన వల్ల జరిగిన నష్టం కంటే 5 ఏళ్ల వైసీపీ పాలనలో జరిగిన నష్టమే ఎక్కువ. అప్పుల ఉబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తోడుగా, ప్రధాని మోదీ అండతో తిరిగి గాడిలోపెట్టేందుకు సీఎం చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారు. వైసీపీ విధ్వంస పాలన ముగిసేనాటికి వెంటిలేటర్ మీద ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కొంత మెరుగుపరిచి ఐసీయూలోకి తీసుకు వచ్చాం. మరింత చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. ఇరిగేషన్, ఆర్ అండ్ బి , పంచాయతీ రాజ్, ఇలా అన్ని శాఖల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నాం, పోలవరం, అమరావతి నిర్మాణాలను వేగవంతం చేశాం. అదే సమయంలో ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అందిస్తూ మెరుగైన పాలన అందిస్తున్నాం. వైసీపీ నేతలు గత ఎన్నికల్లో ఓటమి నిండి గుణపాఠాలు నేర్చుకోకుండా మళ్లీ రప్పా రప్పా నరుకుతాం అంటూ రోడ్లమీదకు వస్తున్నారు. ఇలాంటివాళ్లు ప్రజాస్వామ్యంలో ఉండటానికి అర్హులా అని ప్రజలు కూడా ఆలోచించాలని మంత్రి నిమ్మల విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం రైతులకు శుభవార్త

- బకాయిల చెల్లింపులకు మార్గం సుగమం
- పౌరసరఫరాల సంస్థకు రూ.1000 కోట్లు విడుదల
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి



అమరావతి (చైతన్యరథం): రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రైతుల నుండి సేకరించిన ధాన్యానికి సంబంధించి 24 గంటల్లోనే నగదును రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. 2024-25 రబీ సీజన్‌లో రైతుల నుండి సేకరించిన వరి ధాన్యం బకాయిల చెల్లింపులకు సంబంధించి జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) నుండి ఏపీ మార్క్‌ఫెడ్‌కు రూ.1000 కోట్లు రుణానికి అనుమతి పొందామన్నారు. మార్క్‌ఫెడ్‌కు ఇప్పటికే ఉన్నటువంటి రూ.6,700 కోట్ల రుణానికి అదనంగా రూ.1,000 కోట్ల రుణాన్ని పొందామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్క్‌ఫెడ్ నుండి సదరు రూ.1000 కోట్ల నగదును పౌర సరఫరాల సంస్థకు బదిలీ అయ్యాయని తెలిపారు. ఈ మొత్తంలో రైతులకు ధాన్యం నగదు చెల్లింపులు వెంటనే చేబడతామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

# విశాఖలో సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్

- నవంబరు 14,15 తేదీల్లో నిర్వహణ
- ఏర్పాట్లపై సీఎస్ విజయానంద్ సమీక్ష
- సన్నాహకాలు మొదలుపెట్టాలని ఆదేశం
- 16న మంత్రుల బృందంతో రెండో సమీక్ష



అమరావతి (చైతన్యరథం): వచ్చే నవంబరు 14,15 తేదీల్లో రెండురోజుల పాటు విశాఖపట్నంలో సీఐఐ(కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్) 30వ పార్టనర్‌షిప్ సమ్మిట్ జరగనుంది. ఇందుకు సంబంధించిన సన్నాహక ఏర్పాట్లపై బుధవారం సచివా లయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. టెక్నాలజీని ఉపయోగించి ఈ సమ్మిట్ రిజిస్ట్రేషన్ సహా ఇతర ఏర్పాట్లకు సంబంధించిన అన్ని అంశాలను ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. ఈ సమ్మిట్‌ను విజ యవంతంగా నిర్వహించేందుకు ఇప్పటినుండే తగిన సన్నాహక ఏర్పాట్లను మొదలుపెట్టాలని పరిశ్రమల శాఖ అధికారులను, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ సహా సంబంధిత అధికారులను ఆదే శించారు. ఈ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి ఎప్పటి కప్పుడు సీఐఐతో సమన్వయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి నోడల్ అధికారిగా ఉంటారని చెప్పారు. ఈ సమ్మిట్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి కేంద్ర మంత్రులు, పలు శాఖల ఉన్నతాధికారులు సహా భారత పరిశ్ర మల సమాఖ్య తదితర సంస్థలకు చెందిన అధిక సంఖ్యలో ప్రతి నిధులు పాల్గొననున్నందున అందుకు అనుగుణంగా తగిన పటిష్ట ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రంలోని ముఖ్యమైన ప్రాజెక్టులను ఈ సమ్మిట్ ఎగ్జిబిషన్‌లో షోకేసింగ్ చేసేందుకు ఆయా శాఖల కార్యదర్శులు ఆయా ప్రాజెక్టులు, పథకాలకు సంబంధించిన కంటెంట్‌ను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. మీడియా పార్టనర్‌ను ఖరారు చేయాల ని సమాచారశాఖ డైరెక్టర్‌కు చెప్పారు. పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ మాట్లాడుతూ సీఐఐ 30వ పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు సంబంధించి సీఎస్ అధ్యక్షతన ఇది తొలి వర్కింగ్ కమి టీ సమావేశమని తెలిపారు. ఈనెల 16న రెండవ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం మంత్రుల బృందం (జీఓఎం) సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. వచ్చే వర్కింగ్ కమిటీ సమావేశం నాటికి ఈ సమ్మిట్‌కు చెందిన లోగో, వివిధ ప్రచారాలకు సంబంధించి వీడియో తదితర మెటీరియల్‌ను సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. విశాఖలో జరిగే పార్టనర్ షిప్ సమ్మిట్‌లో భాగంగా రోడ్డు షో, ఎగ్జిబిషన్, పలు ప్రాజెక్టులకు సంబంధించిన ఎంఓయూలను కుదుర్చుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ పార్టనర్‌షిప్ సమ్మిట్‌ను విజయ వంతం చేసేందుకు వీలుగా వివిధ శాఖలకు సెక్టార్ వారీగా బాధ్య తలను కేటాయించడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశం లో ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, డైరెక్టర్ ఐఅండ్‌పీఆర్ హిమాన్షు శుక్లా, పరిశ్రమల శాఖ అదనపు సంచాలకులు రామ లింగేశ్వరరాజు, నెడ్‌క్యాప్ ఎండీ కమలాకర్‌బాబు, సీఐఐ దక్షిణ ప్రాంత రీజనల్ డైరెక్టర్ ఎన్.ఎం.జయేశ్, ఈడీ సాయ్‌కత్‌రాయ్ చౌదరి, ఏపీ హెడ్ బి.శ్రీనివాస్ సతీష్, జీఎం జె.ఇమాన్యుల్ మహే ష్‌కుమార్, సీనియర్ కన్సల్టెంట్ రాజగోపాల్, తదితరులు పాల్గొ న్నారు. ఎంఎయూడీ ముఖ్యకార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్, పర్యాట క సంస్థ ఎండీ ఆమ్రపాలి, ఐటీ శాఖ కార్యదర్శి కె.భాస్కర్, ఆహార శుద్ధి శాఖ కార్యదర్శి చిరంజీవిచౌదరి, తదితర అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

# వైసీపీ దండుపాళ్యం పర్యటనలా జగన్ పరామర్శ యాత్ర

***ఉద్రిక్తతలు సృష్టించేందుకే పర్యటనలు - రాజకీయ డ్రామాలు ఆపాలి - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపాటు***

అమరావతి (చైతన్యరథం): వైఎస్ జగన్ పర్యటన రైతుల కోసం కాదు..రాజకీయం కోసమే అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విమర్శించారు. మామిడి రైతుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. గత ఏడాది తోతాపురి మామిడి ఉత్పత్తి 2.5 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చింది. ఏడాదిలో ఏకంగా 6.5 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. దిగుబడి ఎక్కువగా రావటం వల్ల రైతులకు ధర విషయంలో ఇబ్బంది కలిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు మామిడి రైతులకు అండగా ఉంటూ మద్దతు ధరను ప్రకటించారు. రైతులకు మద్దతు ధర అందించేందుకు చిత్తూరు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతోంది. నెల రోజుల క్రితమే ప్రభుత్వం వైపు నుంచి మామిడి పంటకు మద్ధతు ధర ప్రకటించాం. కిలో రూ.8 తగ్గకుండా పల్ప్ ఫ్యాక్టరీలు, ట్రేడర్లు కొనుగోలు చేసేలా చూస్తున్నాం. కిలోకి రూ.4 చొప్పున అదనంగా ప్రభుత్వం ఇస్తోంది. మొత్తంగా మామిడి రైతులకు కనీసం కిలోకి రూ.12 రూపాయలు వచ్చేలా చర్యలు తీసుకున్నాం. రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా మద్ధతు ధర ప్రకటించడమే కాకుండా కేంద్రం నుంచి సాయం కోసం లేఖలు రాశాం. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద కేంద్ర వాటాగా రూ.130 కోట్లు ఇవ్వాలని గత నెలలోనే కేంద్రానికి లేఖ రాశాం. ఇప్పటి వరకూ చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో 3,08,261 మెట్రిక్ టన్నుల మేర మామిడిని ట్రేడర్లు, పల్ప్ ప్రాసెసింగ్ యూనిట్లు కొనుగోలు చేశాయి. చిత్తూరు జిల్లాలో అత్యధికంగా 1.65 లక్షల మెట్రిక్ టన్నులు, తిరుపతి జిల్లాలో 45 వేల మెట్రిక్ టన్నులు, అన్నమయ్యలో 16,400 మెట్రిక్ టన్నుల మేర మామిడి కొనుగోళ్లు జరిగాయి. ర్యాంపులు, మండీల ద్వారా మరో 81 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఇతర రాష్ట్రాలకు విక్రయించారు. ఇప్పటి వరకూ మొత్తం 50,922 మంది రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు జరిగాయి. ఏపీలోని మామిడి రైతులు ఇబ్బంది పడకుండా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చే తోతాపురి మామిడిని రాష్ట్రంలోకి రానివ్వలేదు. రైతుల విషయంలోనే కాదు పల్ప్ పరిశ్రమల యాజమాన్యాల ఇబ్బందులనూ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. మ్యాంగో పల్ప్ పై ఉన్న 12 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని కేంద్రానికి ఇప్పటికే లేఖ రాశామని మంత్రి మండిపల్లి తెలిపారు.

**పరామర్శ పేరిట రాజకీయాలు..**

ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంటే జగన్ రాజకీయాలు చేస్తున్నారు. రైతుల పేరుతో ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు మాకు అధికారం ఇచ్చారు.. ప్రజలకు మేము అండగా ఉంటాం. పరామర్శలు చేసుకోవచ్చు, నిరసనలు తెలపవచ్చని ఇప్పటికే చాలా సార్లు చెప్పాం. కానీ జగన్ బుద్ధిమాత్రం మారటం లేదు. ఆ పార్టీ వైఖరి కుక్కతోక వంకర సామెతలానే ఉంది. కారు కింద వేసి కార్యకర్తను తొక్కి చంపేసిన జగన్ మళ్లీ రైతుల పేరుతో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. చిత్తూరు జిల్లాలో రైతులను పరామర్శించడానికే జగన్ వెళ్లేట్టయితే బలప్రదర్శన తరహాలో వెళ్లడం ఎందుకు? జన సమీకరణ టార్గెట్లు, వాహనాల మోహరింపు, బలప్రదర్శన ఎందుకు? తోతాపురి మామిడితో సంబంధం లేని కడప జిల్లా నుంచి కార్యకర్తల్ని ఎందుకు తరలిస్తున్నారు? రైతుల పరామర్శకే అయితే మండలాల వారీగా కార్యకర్తల సమీకరణ ఎందుకు? చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి, కడప జిల్లాల నుంచి 25 వేల మంది కార్యకర్తల్ని తరలించాల్సిన అవసరం ఉందా? దీని కోసం 90 బస్సులు, 1810 కార్లు, వ్యాన్లు, 2230 బైకులతో దండయాత్ర చేస్తారా? రైతుల కోసం అని చెబుతున్నారు. మీతో వచ్చే రైతులు గట్టిగా 100 మంది కూడా లేరు. ప్రతీ మండలం నుంచి వందల కార్లతో రావాలని కార్యకర్తలకు ఎందుకు చెప్పారు. మీ రాజకీయ కార్యక్రమాలకు పరామర్శలను వేదికగా చేసుకుంటావా? రైతుల పేరుతో జగన్ పరామర్శకు వెళ్లిన చోట్ల ఏం జరిగిందో చూశాం. గుంటూరు మిర్చియార్డులో పరామర్శకు వెళ్లి మిర్చి టిక్కీలు ఎత్తుకెళ్లిపోయారు. పొదిలిలో పొగాకు రైతుల పరామర్శకు వెళ్లి పొగాకు బేళ్లు తొక్కి నాశనం చేశారు. ఇప్పుడు మామిడి రైతులను ఏం చేద్దామని ఈ దొంగ పరామర్శలు? నీ రాజకీయాలకు రైతులను బలి



చేయొద్దు. పరామర్శకు వచ్చే ముందు జగన్ ఒక ప్రశ్నకు జవాబు చెబితే బాగుంటుంది. వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కన్నసన్నల్లో ఉన్న పల్ప్ ఫ్యాక్టరీలు కొద్దిరోజుల పాటు మామిడి కొనుగోలు చేయకుండా చేసింది వాస్తవమా.. కాదా? అధికారంలో ఉన్నప్పుడు రైతులను ఏనాడు పట్టించుకోని జగన్ అధికారం పోయాక తన రాజకీయం కోసం రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ప్రతీ పర్యటనలోనూ శాంతిభద్రతల సమస్య సృష్టించడమే జగన్ ఆలోచనగా కనిపిస్తోంది. వైసీపీ కుట్రలు, తప్పుడు ప్రచారాలను ప్రజలు కూడా గమనించాలని మంత్రి మండిపల్లి విజ్ఞప్తి చేశారు.

# ఆర్ఎంపీల డిమాండ్ల పరిశీలనకు కమిటీ

**- వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్**



అమరావతి (చైతన్యరథం): కొంతకాలంగా ఆర్ఎంపీలు చేస్తున్న డిమాండ్ల పరిశీలనకు కమిటీ వేస్తామని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆర్ఎంపీలు, ఆశా వర్కర్లు, ఆంధ్రప్రదేశ్ దేశీయ వైద్య సంఘం డిమాండ్లు, సూచనలపై బుధవారం వెలగపూడి ఏపీ సచివాలయంలో మంత్రితో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు టి.డి.జనార్దన్ భేటీ అయ్యారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న ఆర్ఎంపీలు తమకు వృత్తి రక్షణ, శిక్షణ అందించాలని కోరుతున్నారు. గతంలో కొంతమంది ఆర్ఎంపీలకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమాన్ని పునరుద్ధరించాలని కోరుతున్నారు. రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్‌గా సేవలందించాల్సిన ఆర్ఎంపీలు రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్లమని, డాక్టర్లమని చెప్పు కుంటూ ప్రాథమిక చికిత్సా కేంద్రాలుగా బోర్డులు పెట్టుకోవడంపై కొన్ని అభ్యంతారాలొచ్చాయని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు వివరించారు. ఆర్ఎంపీల సేవలను గుర్తించి వారిని కొనసాగించడంపై ఎన్ఎంసీ, సుప్రీంకోర్టు వెలువరించిన అభిప్రాయాలు, ఆర్ఎంపీలు అనుసరిస్తున్న విధానాలపై వస్తున్న అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించి తగు నిర్ణయాలు తీసుకో వాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే ఆశా వర్కర్ల సమస్యలపై కూటమి ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంపై టి.డి.జనార్దన్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆయుర్వేద వైద్యానికి అవసరమైన షధ మొక్కలు పెంచేందుకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కావా లని ఆంధ్రప్రదేశ్ దేశీయ వైద్య సంఘం కోరినందున పరిశీలించా లని జనార్దన్ మంత్రిని కోరారు. అటవీ శాఖ పరిధిలో తమకు స్థలాన్ని కేటాయిస్తే ఎంతో విలువైన షధ మొక్కలు పెంచి అందు బాటులో ఉంచుతామని సంఘం ప్రతినిధులు చెప్పారు. ఈ విష యాన్ని పరిశీలించాల్సిందిగా కోరుతూ అటవీశాఖ, ఉన్నత విద్యా శాఖ మంత్రులకు లేఖలు రాస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సమీక్షలో వైద్యారోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ మంజుల, కమిషనర్ జి.వీరపాండియన్, మెడిసినల్ ప్లాంట్ల్ బోర్డు సీఈవో చంద్రశేఖర్, డీఎంఈ డాక్టర్ నరసింహం సమావేశంలో పాల్గొన్నారు.

# బ్యాటరీ సైకిల్ సిద్ధూకు పవన్ అభినందన

***- రూ.లక్ష ప్రోత్సాహకం అందజేత***



మంగళగిరి (చైతన్యరథం): అతి తక్కువ ఖర్చుతో బ్యాటరీతో నడిచే సైకిల్‌ను రూపొందించిన విజయనగరం జిల్లాకు చెందిన ఇంటర్ విద్యార్థి రాజాపు సిద్ధూని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందిం చారు. వినూత్న ఆలోచనతో సరికొత్త ఆవిష్కరణకు రూపం ఇచ్చిన సిద్ధూ గురించి సామా జిక మాధ్యమాల ద్వారా తెలుసుకుని మంగళగిరి క్యాంపు కార్యాలయా నికి పిలిపించి ప్రత్యే కంగా మాట్లాడారు. సిద్ధూ ఆవిష్కరించిన సైకిల్‌ను స్వయంగా నడిపారు. అతని ఆలోచనలు తెలుసుకుని అబ్బురప డ్డారు. సిద్ధూ రూపొందించిన గ్రాసరీ గురూ వాట్సప్ సర్వీస్ బ్రోచర్ చూసి ప్రత్యేకంగా అభినందించారు. మరిన్ని ఆలోచనలకు పదునుపెట్టా లని ఆకాంక్షిస్తూ రూ.లక్ష ప్రోత్సాహకం అందించారు. ఆ సైకిల్‌పై సిద్ధూని కూర్చో బెట్టుకొని నడిపారు. విజయనగరం జిల్లా జాడవా రి కొత్తవలస గ్రామానికి చెందిన సిద్ధూ సుదూరంలో ఉన్న కాలేజీ కి వెళ్లేందుకు స్వయంగా ఒక ఎలక్ట్రిక్ సైకిల్ తయారు చేశాడు. మూడు గంటలు బ్యాటరీ ఛార్జ్ చేస్తే 80 కిలోమీటర్లు ప్రయాణించ గల ఈ సైకిల్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

# అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లుగా కూటమి పాలన

***- మంత్రి నిమ్మల రామానాయుడు***

తిరువూరు (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమం జోడెడ్ల మాదిరిగా పరుగులు తీస్తూ సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో బుధవారం ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావుతో కలిసి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒకే కుటుంబంలో 5 మంది పిల్లలకు తల్లికి వందనం కింద 65 వేల రూపాయలు అందుకున్న పిల్లలతో మంత్రి నిమ్మల ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1000 రూపాయల పెన్షన్‌ను పెంచడానికి జగన్ కి 5 ఏళ్ళు పడితే , చంద్రబాబు మొదటి నెలలోనే ఒకేసారి రూ.1000 పెంచి అందించారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లోనే అత్యధికంగా ఏడాదికి 30 వేల కోట్ల రూపాయలకు పైగా పింఛన్ల కోసం ఇస్తున్నాం. జగన్ అధికారంలోకి వస్తే అమ్మఒడి కిందఒక బిడ్డకు 15 వేలు, ఇద్దరుంటే 30 వేలు ఇస్తామని ఆయన సతీమణి భారతీరెడ్డితో చెప్పించి, అధికారంలోకి వచ్చాక మాట తప్పారు. గత ప్రభుత్వం లో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. కూటమి ప్రభుత్వ హయాంలో తొలి ఏడాదే 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీ చేసేలా డీఎస్సీ నిర్వహించాం. పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లు జగన్ రద్దు చేస్తే, నేడు 210 అన్న క్యాంటీన్ల ద్వారా రోజుకు 2 లక్షల 50 వేల మందికి కడుపు నింపుతున్నాం. జగన్ హయాంలో ప్రశ్నార్థకంగా మారిన పోలవరం ప్రాజెక్ట్ పనులు పరుగులు పెట్టిస్తున్నాం. సీఎం చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుంటే , జగన్ తన ఓటమికి కారణమైన ప్రజలపై పగ తీర్చుకోవడానికి యాత్రల పేరుతో రప్పా రప్పా చంపుకుంటూ వెళ్తున్నాడు. చట్ట సభల్లో కి మహిళలు రావాలంటూ పోరాటాలు చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం మహిళల వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ వారు రాజకీయాల్లోకి రావాలంటేనే భయపడేలా చేస్తున్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం కు చంద్రబాబు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. గత ప్రభుత్వం చేసిన పాపం చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కి శాపంగా మారింది. గత ప్రభుత్వం సృష్టించిన ఎన్జీటీ, ఈసి అడ్డంకులను అధిగమించి చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు ను పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.

# సభ్యసమాజం తలదించుకునేలా ప్రసన్న వ్యాఖ్యలు

**- మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి**



నెల్లూరు (చైతన్యరథం): వైసీపీ నేత ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలు సభ్య సమాజం తల దించుకునేలా ఉన్నాయని మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. బుధవారం మధ్యాహ్నం నెల్లూరు నగరంలోని వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి నివాసానికి వచ్చిన శ్రీదేవి.. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని కలిసి సంఘీభావం తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడడం దారుణమని, పూజించాల్సిన మహిళలపై సభ్యసమాజం తలదించుకునేలా వ్యాఖ్యలు సరికాదన్నారు. ఎంపీగా పోటీ చేసి డిపాజిట్లు దక్కని అనిల్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. వైసీపీలో ఉన్నప్పుడు వేమిరెడ్డి దంపతులని దేవుళ్ళు అన్నారని, ఇప్పుడు పార్టీ మారిపోతే వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సమంజసం కాదన్నారు. పర్యటనల పేరుతో కార్యకర్తలన్ని చంపేస్తున్నారని, అమరావతికి పరిశ్రమలు రానీకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి తన వ్యాఖ్యలని వెనక్కి తీసుకుని ప్రశాంతిరెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలను జగన్ ఖండించకుంటే మహిళా లోకం క్షమించదన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకురాలు తాళ్ళపాక అనురాధ, భూలక్ష్మి, ఇతర మహిళా నేతలు పాల్గొన్నారు.

# ద్విగ్విజయంగా కొనసాగుతున్న తొలి అడుగు


మడకశిరలో లబ్ధిదారులతో ముచ్చటిస్తున్న ఎం.ఎస్ రాజు సతీమణి


భీమిలిలో కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి గంటా


రాజానగరంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బొండు వెంకటరమణ చౌదరి


విజయవాడ నగరంలో ప్రచారం చేపడుతున్న టీడీపీ నేత నాగుల్ మీరా


యర్రగొండపాలెంలో అవగాహన కల్పిస్తున్న టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎరిక్షన్ బాబు


తిరువూరులో టీడీపీ నేత శావత దేవత్ ఇంటింటి ప్రచారం


మైలవరం నియోజకవర్గంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీ కేశినేని చిన్ని


పెడన నియోజకవర్గంలో ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్


గుడివాడలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము


ఏలూరులో బడేటి చంటి ఆదేశాల మేరకు ప్రచారం


కైకలూరులో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నేతలు, కార్యకర్తలు


అనంతపురంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్


ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి


కొవ్వూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు


డోన్ నియోజకవర్గంలో ఇంటింటి తొలి అడుగు కార్యక్రమం చేపడుతున్న కోట్ల


విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బొండా


పుట్టపర్తిలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి


ఆదోనిలో కరపత్రాలు పంపిణీ చేస్తూ అవగాహన కల్పిస్తున్న టీడీపీ నేతలు

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు

**● ఐదేళ్ల పాలనలో వైసీపీ అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టేసిన వైసీపీ ప్రభుత్వం : గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం (చైతన్యరథం): ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టేసిందని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే తిరిగి అభివృద్ధిని పరుగులు పెట్టించిందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. బి.ఆర్ తాళ్లవలస గ్రామాల్లో బుధవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా అయిన గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాది కాలంలో అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధి గురించి వివరించారు. అయినాడ గ్రామంలో పలువురు ప్రజలు గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, ప్రధాన మార్గం మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ కుళాయిలు వేయించి తాగునీరు సరఫరా చేస్తామని, ప్రధాన రోడ్డు మరమ్మతులకు చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందించారు.

# పీ-4పై చౌకబారు విమర్శలు మానుకోండి



విజయనగరం (చైతన్యరథం): పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ-4 కార్యక్రమాన్ని చంద్రబాబు ఏర్పాటు చేసి, దానిపై ప్రత్యేక దృష్టి సారించారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు నాగార్జున తెలిపారు. అటువంటి కార్యక్రమం గురించి ఎమ్మెల్సీ బొత్స, చిన్న శ్రీనులు కనీసం అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, ఇటువంటి చౌకబారు విమర్శలు మానుకోవాలని హితవుపలికారు. విజయనగరం టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, జడ్పీ చైర్మన్ జిల్లాలో అవినీతి సామ్రాట్‌లన్న విషయం ఎవరిని అడిగిగా చెబుతారన్నారు. 2019-24 కాలంలో కోట్లాది రూపాయలు వీరు దోచుకున్నారన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గురించి వీరిద్దరూ మాట్లాడడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. ఆయన విజన్ ఉన్న నాయ కుడన్నారు. తొలిసారి ఎమ్మెల్యే, మంత్రిగా ఆయన గజపతినగరం నియోజకవర్గం, జిల్లాను ముందుకు నడిపించేందుకు అహర్నిశలు శ్ర మిస్తున్నారన్నారు. అటువంటి ఆయనపై ఎమ్మెల్సీ బొత్స, జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను విమర్శించడం తగదన్నారు. ఏడాది పాలనలో సూపర్‌సిక్స్‌లో ఇప్పటికే కొన్ని హామీలు అమలయ్యాయని, వచ్చే నెలఖరులోగా సూపర్‌సిక్స్‌లో మరికొన్ని హా మీలు అమలు కానున్నాయన్నారు. సమా వేశంలో టీడీపీ నాయకులు ఐవీపీ రాజు, కనకల మురళీమోహన్, ప్రసాదరావు, పాణిఫాణీరాజు, బంగారుబాబు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు



విజయనగరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని రాష్ట్ర ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారురాజు అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా బుధవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూసపాటిరేగ మండలంలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. యాతపేటలో ప్రజలు కొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా వీటిని పరిష్కరించాలని ఆయన మండల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నం నాయుడు, నాయకులు మహంతి శంకరరావు, పిన్నింటి సన్యాసినాయుడు, పిన్నింటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

●నిత్య శ్రామికుడు చంద్రబాబునాయుడు

●సుపరిపాలనలో తొలిఅడుగుకు వస్తున్న ఆదరణతో వైసీపీ నాయకులు బెంబేలెత్తుతున్నారు : కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో సాగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. బుధవారం ఆలమూరు మండలం గుమ్మిలేరు, మోదుకూరు గ్రామాల్లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పనిచేసే ప్రభుత్వమే కూటమి ప్రభుత్వమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిత్య శ్రామికుడని వ్యాఖ్యానించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి వస్తున్న స్పందన చూసి వైసీపీ నేతలు బెంబేలెత్తుతున్నారని అభిప్రాయపడ్డారు. నాటి వైసీపీ పాలనలో రాష్ట్రంలో భయానక వాతావరణం నెలకొని ఉండేదని, కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని బండారు వ్యాఖ్యానించారు. కూటమి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలవుతున్నాయని, తమకు భవిష్యత్తు లేదని గ్రహించి వైసిపి నాయకులు అసత్యాలు, అబద్ధాలు అదేపనిగా ప్రచారం చేస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవ ఈ నెలలో అమలవుతుందని, ఆగస్టు 15న చెల్లెమ్మలకు ఉచిత బస్ ప్రయాణం పథకం అమలులోకి వస్తున్నందున వైసీపీ నేతలు ముందుగానే బస్సులెక్కి అబద్ధాలు ప్రచారాలుకు శ్రీకారం చుట్టారన్నారు. ఏడాదిలో జరిగిన అభివృద్ధిని మించిన అభివృద్ధి మరో నాలుగేళ్లలో జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రజాప్రభుత్వాన్ని ప్రతీ ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు.

## కూటమి పాలనతో పేదల బతుకుల్లో వెలుగులు

●సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కొండబాబు



కాకినాడ (చైతన్యరథం): కూటమి పాలనతో పేదల బతుకుల్లో వెలుగులు విరుజిల్లుతున్నాయని, వైసీపీ నాయకులు ఎన్ని కుతంత్రాలు వేసినా రాష్ట్రంలో అభివృద్ధిని ఆపలేరని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక 5, 22 డివిజన్ నందు ఇంటింటా ప్రచారం చేసి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ప్రజల అభిప్రాయాలను మై టీడీపీ యాప్‌లో పొందుపరిచారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొండబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమానికి సమానం ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగించడం జరుగుతుందని, కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ వెళుతుంటే చైతన్యవంతులైన ప్రజలు ఆశీర్వదించి ఆదరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు దేవు జయలక్ష్మి, పిల్ల లక్ష్మీ ప్రసన్న, వీరంరెడ్డి వెంకట్ లక్ష్మి శ్రీనివాస్, తాడి శ్రీను, బత్తుల భవాని, ఆకేటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం నుంచి తిరువణ్ణామలైకు ప్రత్యేక రైలు

నరసాపురం (చైతన్యరథం): ఏపీ నుంచి అరుణాచలం వెళ్లే భక్తులకు రైల్వేశాఖ శుభవార్త చెప్పింది. భక్తుల ఇబ్బందులను తొలగించేందుకు పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం నుంచి తిరువణ్ణామలైకు ప్రత్యేక రైలు ప్రారంభించింది. ఈ ట్రైన్‌ను నరసాపురం ఎంపీ, కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ జెండా ఊపి ప్రారంభించారు. తీర ప్రాంతం నుంచి తిరువణ్ణామలైకు నేరుగా వెళ్లే రైలు లేక భక్తులు అనేక ఇబ్బందులు పడుతుండటంతో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ చొరవతో నరసాపురం – తిరువణ్ణామలై ప్రత్యేక ట్రైన్‌ను రైల్వే శాఖ కేటాయించింది.

# వ్యవసాయానికి 'ప్రభుత్వ డ్రోన్' సాయం

● 80 శాతం సబ్సిడీతో రైతు బృందాలకు అందిస్తున్న కూటమి ప్రభుత్వం

● అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మొదటి విడతలో 24 డ్రోన్లు మంజూరు

● డ్రోన్‌తో ఎలా పనిచేయాలో 12 అంశాలతో కూడిన ప్రత్యేక శిక్షణ



వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా అన్నదాతలకు కూటమి ప్రభుత్వం పెరుగుతున్న ఖర్చులను నియంత్రించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా సాగుకు అవసరమైన యంత్ర పరికరాలను సబ్సిడీపై అందిస్తోంది. ప్రస్తుతం డ్రోన్ల సరఫరా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పంట పొలాల్లో క్రిమిసంహార మందుల పిచికారీ, ఎరువులు, విత్తనాలు చల్లడం తదితర పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు డ్రోన్లను క్షేత్ర స్థాయికి తీసుకువస్తున్నారు. వీటిని 80 శాతం సబ్సిడీతో రైతు బృందాలకు అందిస్తున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మొదటి విడతగా 24 డ్రోన్లు మంజూరు చేశారు. వాటిలో 18 డ్రోన్లను రైతులకు పంపిణీ చేశారు. మిగిలిన 6 డ్రోన్లను వివిధ మండలాల్లోని గ్రూపులకు కేటాయిస్తారు.

**ఇవీ ఉపయోగాలు:** ప్రస్తుత పరిస్థితుల్లో, పురుగుమందులు, ఎరువులు పొలాల్లో పిచికారీ చేయాలంటే రోజుకు ఒక మనిషికి ఎకరానికి రూ. 700 వరకు చెల్లించాలి. పని పూర్తి చేయడానికి కనీసం 5 గంటల సమయం పడుతుంది. పిచికారీ చేయాల్సిన స్ప్రే ఎకరానికి 200 లీటర్లు పడుతుంది. అదే పనిని డ్రోన్ ద్వారా చేయడానికి కేవలం 4 నిమిషాలు సరిపోతుంది. దీనికి రూ.400 నుంచి రూ.500 వరకు ఖర్చవుతుంది. కేవలం 10 లీటర్ల మందు పిచికారీ చేస్తే సరిపోతుంది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో కూలీల కొరతను అధిగమించేందుకు ఈ డ్రోన్ విధానం ఉపయోగపడుతుంది.

**రూ.1.96 వేలకే యంత్రం:** డ్రోన్ ధర రూ.9.80 లక్షలు కాగా, ఈ మొత్తాన్ని రైతు ముందుగా చెల్లించాల్సి ఉంటుంది. ఆ మొత్తాన్ని బ్యాంకు రుణంగా రూ.4.90 లక్షలు ఇస్తే, రైతు రూ.4.90 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అనంతరం ప్రభుత్వం సబ్సిడీగా రూ.7.84 లక్షలు తిరిగి ఇస్తుంది. దీంతో రైతుకు రూ.1,96,000కే యంత్రం లభిస్తుంది.

**ఒక వ్యక్తికి ప్రత్యేక శిక్షణ:** రైతులు కనీసం ఐదుగురు కలిసి ఓ గ్రూపుగా ఏర్పడాలి. వీరిలో ఒక వ్యక్తి కనీస విద్యార్హత 10వ తరగతి వరకు లేదా ఐటీఐ చదివి ఉండాలి. ఆ రైతుకు డ్రోన్‌తో ఎలా పని చేయాలి, నిర్వహణ, ఎరువులు, మందుల పిచికారీ ఎలా చేయాలనే మొదలైన అంశాలపై 12 రోజుల పాటు అమలాపురంలో ప్రత్యేక శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణ పొందిన వ్యక్తి మాత్రమే పరికరంతో పని చేయాలి. దీనికి సంబంధించిన నిబంధనలతో ఒప్పంద పత్రం ఇస్తారు.

**అవసరాన్ని బట్టి కేటాయింపు:** ప్రస్తుతం జిల్లాకు 24 డ్రోన్లు కేటాయించినా అవసరాన్ని బట్టి ఆసక్తి గల రైతులు గ్రూపులుగా ఏర్పడి ముందుకు వస్తే, జిల్లా కలెక్టర్ అనుమతితో మరిన్ని కేటాయిస్తారు. డ్రోన్ తీసుకున్న గ్రూప్ సభ్యులు తమ సొంత పొలాలతో పాటు ఇతరుల పొలాల్లో డ్రోన్లతో పని చేసేందుకు రూ.400 నుంచి రూ.500 వరకు వసూలు చేయవచ్చు. ఇలా ఒక సీజన్‌లోనే పెట్టుబడి మొత్తం తిరిగి ఇచ్చే అవకాశం ఉందని మండపేట మండల వ్యవసాయ అధికారి కె. ప్రభాకర్ వెల్లడించారు.



## మంచి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలి : కళా వెంకట్రావు



చీపురుపల్లి (చైతన్యరథం): ప్రజలు మంచి ప్రభుత్వానికి అండగా ఉండాలని చీపురుపల్లి ఎమ్మెల్యే కళావెంకటరావు కోరారు.వైసీపీనాయకులు తాటాకు చప్పుళ్లకు బెదిరేది లేదని పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని లవిడాం గ్రామంలో సీసీరోడ్డును ప్రార ంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది వైసీపీ నాయకులు అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కేటీఆర్, వెన్న సన్యాసినాయుడు, కిరణ్‌కుమార్,సీహెచ్ మహేశ్వరరావు, దాసరి శివప్రసాద్, సన్యాసినాయుడు పాల్గొన్నారు.

## పీ-4తో పేదరికంపై యుద్ధం చేయబోతున్నాం : ఎమ్మెల్యే నసీర్

●16వ వార్డులో సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు నిర్వహణ

● ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రోగ్రెస్ అడిగిన ఎమ్మెల్యే

● నూరుశాతం సంతృప్తిగా ఉన్నామని చెప్పిన ప్రజలు



గుంటూరు (చైతన్యరథం): కూటమి సుపరిపాలన ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజల ముంగిటకు వచ్చిన తమ నాయకుడు ఎమ్మెల్యే నసీర్ కు ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. ఏడాది కాలంలో తమ ఇంటికే సంక్షేమాన్ని తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ ను మనసారా ఆశీర్వదిస్తున్నారు. సుపరిపాలన –మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 16వ వార్డులో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి తమ పరిపాలన ఏడాది ప్రోగ్రెస్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పాలనలో వందకు ఎన్ని మార్కులు వేస్తారంటూ ప్రజలను అడిగారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిపై తామంతా సంతోషంగా ఉన్నామని, వందకు వంద మార్కుల వేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ చెప్పిన మాట చెప్పిన విధంగా సంక్షేమ అభివృద్ధి, పథకాలను అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలిపారు. పింఛన్లు నాలుగు వేల రూపాయలు పెంచి ప్రతి నెల ఇంటికే తీసుకొచ్చి అందిస్తున్న ప్రభుత్వాన్ని అవ్వ తాతలు హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. అనారోగ్యంతో ఏ ఒక్కరు బాధపడకూడదని కృత నిత్యంతో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 200 మందికి రూ.2.50 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల ద్వారా భరోసా కల్పించామని తెలిపారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి వందల కోట్లతో పనులు చేపట్టామని వెల్లడించారు. గుంటూరు జీజీహెచ్ లో పేదలకు మరింత వైద్య సేవలు అందించేందుకు దాతలను భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. దీంతోపాటు పీ4 కార్యక్రమం ద్వారా పేదరికంపై యుద్ధం చేయబోతున్నామని పేర్కొన్నారు.

చైతన్యరథం

## జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

# పరామర్శలు కూడా పథకాలు.. ప్రణాళికల ప్రకారం చేయడం జగన్‌కే చెల్లింది : ప్రత్తిపాటి పుల్లారావు

**●పంటగురించి..సాగు గురించి తెలియని వ్యక్తి పదవీకాంక్షతో ప్రభుత్వంపై బురదజల్లుతున్నాడు**

**●2019 ఎన్నికలప్రచారంలో రైతులకిచ్చిన హామీల్లో జగన్ ఒక్కటీ నెరవేర్చలేదు**

**● కిలో పొగాకు రూ.36వేలన్న వ్యక్తి.... ఇప్పుడు కిలోమామిడి రూ.3వేలన్నా ఆశ్చర్యం లేదు**



చిలకలూరిపేట (చైతన్యరథం): "రైతుల పరామర్శ పేరుతో గొప్పగా రక్తికట్టిద్దామన్న జగన్ నాటకం అభాసుపాలైంది. రైతులస్థానంలో కార్యకర్తల్ని ఉంచి బంగారుపాళ్యంలో వైసీపీ చేసిన విన్యాసాలను ప్రజలు ఛీ కొడుతున్నారు. పరామర్శల్ని కూడా పథకాలు... ప్రణాళికల ప్రకారం చేయడం జగన్‌కే చెల్లింది తన హయాంలో ప్రభుత్వవాటాగా పంటలబీమాకు విడుదల చేయాల్సిన సొమ్ము... చంద్రబాబు ప్రశ్నించేవరకు ఇవ్వని జగన్ నేడు రైతుల గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకోవడానికి కూటమిప్రభుత్వం అన్నిచర్యలు చేపట్టింది. రాజధానికి భూములిచ్చిన రైతులపై ప్రతీకారచర్యలకు పాల్పడిన వ్యక్తి.. రైతులసంక్షేమంపై మాట్లాడటం సిగ్గుచేటు. మామిడిలో ఎన్నిరకాలు ఉన్నాయో... ఏ రకం చెట్టుకి ఎన్నికాయలు కాస్తాయో తెలియని వ్యక్తి మామిడి రైతుల్ని పరామర్శించడానికి వెళ్లాడు. కిలోపొగాకు రూ.36వేలకు కొన్నారని చెప్పినట్టే.. ఇప్పుడు కిలోమామిడి రూ.3వేలు అన్నా ఆశ్చర్యంలేదు. పంటగురించి.. సాగు గురించి ఏమాత్రం అవగాహన లేని వ్యక్తి పదవీకాంక్షతో రగిలిపోతూ.. మంచి చేస్తున్న ప్రభుత్వంపై బురదజల్లుతున్నాడు.

**2019లో రైతులకు ఇచ్చిన హామీల్లో జగన్ ఒక్కటీ నెరవేర్చలేదు**

2019 ఎన్నికల ప్రచారంలో తాను ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలోరైతురాజ్యం వస్తుందని జగన్ ఊదరగొట్టింది నిజం కాదా? ప్రతి రైతు కుటుంబానికి పంటసాయంగా రూ.50వేల ఆర్థిక సాయం చేస్తానన్నాడు. రాష్ట్రంలోని ప్రతి రైతుకు వడ్డీలేని పంటరుణాలు అన్నాడు. ఉచితంగా బోర్లు వేయిస్తానన్నాడు. వ్యవసాయానికి పగటిపూటే 9గంటల నాణ్యమైన విద్యుత్ ఉచితం అన్నాడు. రైతులు పైసా కట్టకుండా ప్రభుత్వమే మొత్తం పంటలబీమా సొమ్ము చెల్లిస్తుంది అన్నాడు. రూ.3వేలకోట్లతో ధరలస్థిరీకరణ నిధి, రూ.4వేలకోట్లతో ప్రకృతి విపత్తుల సహాయ నిధి ఏర్పాటు చేస్తానన్నాడు. వీటిలో ఏ ఒక్కహామీని ఐదేళ్ల పాలనలో జగన్ అమలుచేయలేదు. పైగా చంద్రబాబు అంతకుముందు రైతులకు సబ్సిడీపై అందించిన డ్రిప్.. స్ప్రింక్లర్లు, యాంత్రీకరణ పరికరాలు, టార్పాలిన్లు.. ట్రాక్టర్లు పంపిణీని జగన్ పూర్తిగా పక్కన పెట్టేశాడు.

**చంద్రబాబు, కూటమిప్రభుత్వం రైతులకు చేసేది జగన్‌కు కనిపించదు**

సరైన ధరలేదని, రైతులు నష్టపోకూడదనే చంద్రబాబు మిర్చి, పొగాకు, కోకో, మామిడి ఉత్పత్తుల్ని ప్రభుత్వమే కొనేలా చేశారు. ఇప్పటికే పొగాకు రైతులకు రూ.270కోట్ల వరకు చెల్లించారు. మామిడికి ప్రభుత్వం తరుపున కిలోకు రూ.4లు చెల్లిస్తున్నారు. కర్ణాటకలో కిలోకు రూ.2లు మాత్రమే అక్కడి ప్రభుత్వం ఇస్తుంటే అది జగన్‌కు.. ఆయన సాక్షిపత్రికకు గొప్పగా కనిపించింది. చంద్రబాబు.. కూటమిప్రభుత్వం చేసేది మాత్రం ఎప్పటికీ కనిపించదు. ఎందుకంటే ప్రజల సమస్యలు.. వారి కష్టసుఖాలు జగన్ కు అనవసరం. ఆయనకు కావాల్సింది అధికారమే. ఆ అధికార యావతోనే పర్యటనలు.. పరామర్శల పేరుతో రాష్ట్రంలో అలజడి..ఆందోళనలు సృష్టించి తన పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నాడు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ చేసిన ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): పక్షవాతంతో నడవలేక ఇబ్బంది పడుతున్న ఇద్దరు బాధితులకు ఎంపీ కేశినేని శివనాథ్ పశ్చిమ నియోజకవర్గం గణపతిరావు రోడ్డులోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో బుధవారం చేతి కర్రలు పంపిణీ చేశారు. పక్షవాతానికి గురైన 51వ డివిజన్‌కి చెందిన పొలుసు నాని, 47వ డివిజన్‌కి చెందిన ఎరుపల్లి నారాయణమ్మలకు చేతికర్రలు ఎంపీ కేశినేని శివనాథ్ అందజేశారు. పక్షవాతంతో బాధపడుతూ రాలేకపోయిన ఎరుపల్లి నారాయణమ్మ తరుపున ఆమె భర్త రామారావుకి చేతి కర్ర అందజేయటం జరిగింది. పేద ప్రజలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా వుంటుందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షుడు ఆర్.మాధవ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ సుఖాసీ కిరణ్, 51వ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ కుంచం దుర్గారావు, 47వ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ నాగోతి రామారావులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి సీఎం చంద్రబాబు

**● గుడివాడ నియోజకవర్గంలో 36 మందికి రూ.20 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**



గుడివాడ (చైతన్యరథం): పేదల పక్షపాతి సీఎం చంద్రబాబు అని, పేద వర్గాల ఉన్నతికి ఎన్టీఆర్ స్ఫూర్తిని సీఎం చంద్రబాబు కొనసాగిస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని టీడీపీ కార్యాలయం (ప్రజావేదిక)లో... నియోజకవర్గ పరిధిలోని 36 బాధిత కుటుంబాలకు రూ.20.20 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మరియు ఎల్ఓసి పత్రాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూటమి నాయకులతో కలిసి బుధవారం మధ్యాహ్నం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే రాములకు ధన్యవాదాలు చెప్పారు. పలువురు బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ కష్టకాలంలో అండగా ఆదుకున్నారంటూ ఎమ్మెల్యే రాము చేతులు పట్టుకొని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ.... రాష్ట్రంలోని పేదవర్గాల సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అనారోగ్య సమస్యలతో కష్టకాలంలో ఉన్న పేదవర్గాలకు భరోసాగా ఏడాది పాలనలోనే రూ.490 కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధి నిధులు మంజూరయ్యాయన్నారు. గుడివాడ నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో రెండు కోట్ల 14 లక్షల చెక్కులు ఇప్పటివరకు అందించినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన ప్రజల కష్టాలను, ప్రణాళిక బద్ధంగా పరిష్కరించేందుకు చంద్రబాబు తీసుకుంటున్న అనేక చర్యలు విజయవంతమై పేదవర్గాల ఉన్నతికి చేయూతనిస్తున్నాయన్నారు. ఈ మేరకు ఇప్పటికే వృద్ధ వికలాంగ పెన్షన్లు పెంచడమే కాకుండా, సూపర్ సిక్స్ హామీలను వడివడిగా అమలు చేస్తుండటాన్ని మనందరం చూస్తున్నామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. పేద వర్గాల అభ్యున్నతికి ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్పష్టం చేశారు.

## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం : యార్లగడ్డ

గన్నవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమల్లో భాగంగా వచ్చే నెల 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ఉంగుటూరు మండలం పెద్ద అవుటపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన యార్లగడ్డ జోసెఫ్ తంబి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాల అమలు ను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు, రేషన్, తల్లికి వందనం పథకాల లబ్ధిదారులతో ముచ్చటించారు. ఏడాదికాలంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. స్థానికుల నుంచి సమస్యలపై అర్జీలు స్వీకరించిన ఆయన వాటిని పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ డిసెంబర్ 15 నుంచి మహిళలు ఫ్రీ బస్సు పథకాన్ని వినియోగించుకోవచ్చని ఎందుకోసం జిల్లానీ యూనిట్గా నిర్ణయించినట్లు చెప్పారు. ఈ మేరకు మహిళలకు జిల్లా మొత్తం ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ మహిళా పక్షపాతి అని మహిళలకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత తమ పార్టీకి దక్కిందన్నారు. తొలిసారి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న ఎన్టీ రామారావు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించినట్లు గుర్తు చేశారు. అప్పటినుంచి మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ముందుకు సాగుతుందని వివరించారు.



## కూటమి పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలి : వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గం మొవ్వ మండలం మొవ్వపాలెం, వేములమడ గ్రామాలలో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమాన్ని వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్,యూనిట్ మరియు బూత్ ఇన్చార్జ్ లు ప్రతి బూత్‌లో ఇంటింటికి వెళ్లి ఏడాదిగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంపై రూపొందించిన కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ వాళ్ళ సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలని నాయకుల్ని వర్ల కుమార్‌రాజా కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

రాజానగరం (చైతన్యరథం) : ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని ఆసుపత్రిలో చేర్చి రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మానవత్వం చాటుకున్నారు. వివరాల ప్రకారం.. నడకుదురుకు చెందిన కంచుమర్తి తాతాజీ, పెద్దిరెడ్డి సాయిబాబు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా దివాన్చెరువు వద్ద టైరు పేలి గాయాలపాలయ్యారు. అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వారిని తన కారులో ఎక్కించుకుని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. అనంతరం జనసేన పార్టీ నా సేనకోసం.. నా వంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మికి తెలిపారు. ఆమె క్షతగాత్రులను పరామర్శించి, వారి కుటుంబసభ్యులతో మాట్లాడారు.

# మాదిగల సంక్షేమానికి రూ.40 వేల కోట్లు

నెల్లూరు, (చైతన్యరథం): మాదిగల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని దానికోసం కోసం రాష్ట్ర బడ్జెట్లో 40 వేల కోట్లు కేటాయించామని, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ డా.ఉండవల్లి శ్రీదేవి అన్నారు. బుధవారం స్థానిక రహదారులు భవనాల అతిథి గృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదిగల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం 51 కోట్లు మంజూరు చేసిందని అదేవిధంగా జిల్లాలో 89 షాపింగ్ గాను 55 షాపింగ్ కాంప్లెక్స్ లు పని చేస్తున్నాయని మిగతా 27 షాపింగ్ కాంప్లెక్స్ ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దళితులను అన్ని రకాల ఆదుకోవడంలో భాగంగా డ్రైవర్లను కారు ఓనర్లుగా చేసే విధంగా ఇన్నోవా కార్లు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో గతంలో మంజూరు చేయడం జరిగిందని అదేవిధంగా విదేశీ విద్యను



ప్రారంభించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం వీటన్నిటినీ కనుమరుగు చేసిందన్నారు. దళితుల భూమిని కూడా బలవంతంగా లాక్కోవడం జరిగిందన్నారు. తమ నియోజకవర్గమైన తాడికొండలో 30 శాతం మంది దళితులు ఉన్నారని 70 శాతం మంది ఇతరులు ఉన్నారన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధి రాష్ట్రానికి ఎంతో అవసరమని తద్వారా ఎన్డీఏ కూటమి ఐదు లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దళితులపై అక్రమ కేసులు పెట్టడం జరిగిందని ఆమె తెలిపారు. గతంలో దళిత వాడల అభివృద్ధిని సగానికి సగానికి కోత కోయడం జరిగిందన్నారు.2014వ సంవత్సరం తర్వాత ఉన్నత విద్యలను అభ్యసించడానికి ప్రోత్సాహం లభించలేదన్నారు.17 మెడికల్ కాలేజీలలో 540 సీట్లను కోల్పోవడం జరిగిందన్నారు. దళితుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె తెలిపారు. ఎన్నో ఉద్యమాలు జరిగాయని ఆమె తెలిపారు. దళితులకు విద్య ఉపాధి అవకాశాలు రావాలని ఆమె అన్నారు. బుధవారం నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా ఎస్సీ ఆఫీసులో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత 30 సంవత్సరాల వరకు దళితుల అభ్యున్నతి కొరకు పాటుబడిన వారు లేరని 1982వ సంవత్సరం తర్వాత అప్పటి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగిందన్నారు. మాదిగల అభ్యున్నతికి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఇన్చార్జి అధికారి శ్రీనివాసరావు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ వేమిరెడ్డి సహకారంతోనే మినీబైపాస్ అభివృద్ధి పనులు

### నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కృతజ్ఞతలు

నెల్లూరు, రూరల్, (చైతన్యరథం): అభివృద్ధి కార్యక్రమాలు చేయాలంటే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఒక్కడివల్లే సాధ్యమని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు రాష్ట్రంలో ఎక్కడా జరగలేదన్నారు. 339 అభివృధి పనులు మొదలుపెట్టి పూర్తిచేయడం చాలా గొప్ప విషయమన్నారు. నిస్వార్ధ ప్రజాసేవకుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని మినీబైపాస్ రోడ్డు అభివృద్ధి కి 15 కోట్ల రూపాయల నిధులతో శంకుస్థాపన చేశారు. మినీ బైపాస్ రోడ్డు అభివృద్ధి పనుల నిధులకు సహకరించిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చీడ పురుగులను రాజకీయాల నుంచి తరిమేయండి

### వైసీపీ నేత ప్రసన్నపై ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆగ్రహం

కోవూరు, (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజలు తనపై చూపుతున్న ఆదరాభిమానాలు చూసి ఓర్వలేకే ప్రసన్న చెవాకులు పేలుతున్నాడని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విరుచుకుపడ్డారు. విడవలూరు మండలం వరిణి, దండిగుంట గ్రామాలలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. యోగ క్షేమాలు విచారిస్తూ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక సమస్యల కారణంగా తల్లికి వందనం తదితర ప్రభుత్వ పథకాలు అందని వారి సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించ వలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. చెడు తిరుగుళ్లకు



దూరంగా వుండాలని స్థానిక యువతకు హితవు పలికారు. సామాజిక మాధ్యమాల్లో పడి చదువులు పాడు చేసుకోకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపాలని వరిణి, దండిగుంట యువకులకు క్రికెట్‌కిట్, వాలీబాల్ అందచేయాలని ఆమె వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. నడవలేని ఓ దివ్యాంగుడి అవస్థలు చూసి స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ అందచేస్తానని హామీ యిచ్చారు. పంచాయతీ స్థలాన్ని శ్మశానికి కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రసన్న అనుచిత వాఖ్యలపై స్పందించి తనకు సంఘీభావం తెలిపిన సీఎం చంద్రబాబు నాయుడు, డీసీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్ ఇతర మంత్రులు సహచర ఎమ్మెల్యేలు, కోవూరు నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ధనవ్యావాదాలు తెలియచేసారు. విడవలూరు టిడిపి మండల అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెముకుల చైతన్య, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఆడపల శ్రీధర్ రెడ్డి, మల్లికార్జున, మాధవరావులతో పాటు టీడీపీ బూత్ కమిటీ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

# ప్రసన్న వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

కోవూరు, (చైతన్యరథం): ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన దిగుజారుడు వ్యాఖ్యలను ఖండిస్తున్నామని నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి పేర్కొన్నారు. ప్రసన్ కుమార్ రెడ్డి యావత్తు సమాజం, వాళ్ళ ఇంట్లో మహిళలు ఛీ కొట్టేలాగా అసభ్యకరంగా మాట్లాడారన్నారు. జగన్మోహన్ రెడ్డి సతీమణి భారతిని అసభ్యకరంగా మాట్లాడిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త అయినా కిరణ్ అనే వ్యక్తిని అరెస్టు చేసి జైల్లో పెట్టి మహిళలను ఆ గౌరవ పరచకూడదు గౌరవించాలి అనే సందేశాన్ని ఇచ్చిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు.నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి శ్రీదేవి, శ్రీలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.




# వైసీపీ నేత ప్రసన్న కుమార్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

### దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, (చైతన్యరథం): మహిళా శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు. దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దొనకొండ మండలం, కొంచర్ల కోట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. వ్యక్తిగత జీవితాన్ని ఉద్దేశిస్తూ ప్రశాంతి రెడ్డిపై ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని డాక్టర్ లక్ష్మీ తీవ్రంగా మండిపడ్డారు. మహిళల పట్ల వైసీపీ నేతలకు గౌరవం లేదని, మరోసారి ఆ పార్టీ నేత రుజువు చేశారన్నారు. తల్లీ, చెల్లీ అంటే గౌరవం లేని జగన్మోహన్ రెడ్డి బాటలో ఆ పార్టీ నేతలు ఇలాంటి



దిగజారుడు రాజకీయాలు చేస్తూ మహిళలను కించపరుస్తూ వారి మనోభావాలు దెబ్బతీస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బూతులు పార్టీకి గడిచిన ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితమైనా ఇప్పటికీ బుద్ధి రాలేదన్నారు. ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి బాటలో వారి నాయకులూ కూడా నడుస్తున్నారని ఆమె విమర్శించారు. మహిళల గౌరవాన్ని కించపరిచేలా మాట్లాడిన వైసీపీ నేత ప్రసన్న కుమార్ రెడ్డిని రాజకీయాల నుంచి వెలివేయాలన్నారు. వైసీపీ నేతలు అంటే మహిళలు, బడుగు, బలహీన వర్గాలు భయపడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వైసీపీ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి జిల్లాల పర్యటనకు వస్తున్నారంటే ఎక్కడ విధ్వంసాలు సృష్టిస్తారోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. పొదిలిలో మహిళలపై దాడులు చేయడం, రాజధాని రైతులను కించపరుస్తూ సాక్షి మీడియా ప్రచారాలు చేయడం, ఆ పార్టీ అధినేత క్షమాపణ చెప్పకపోగా సమర్ధించు కోవడంతో వారి పార్టీ నేతలు అదే బాటలో నడుస్తూ మహిళా శాసనసభ్యులని కూడా చూడకుండా వారి కుటుంబాన్ని ప్రజల్లో చులకన చేసేందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వెంటనే ప్రసన్నకుమార్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలని డాక్టర్ లక్ష్మి డిమాండ్ చేశారు. లేని పక్షంలో మహిళల ఆగ్రహానికి, తిరుగుబాటుకు గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

# నెల్లూరు వార్డుల్లో టీడీపీ తొలిఅడుగులు

### పథకాల అమలుపై ఆరా, సమస్యల పరిష్కారానికి హామీలు

నెల్లూరు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని నెల్లూరు సిటీ కంసాలి వీధి అగ్నిపేట సవరాలు వీధి కామాటివీధి తదితర ప్రాంతాలలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో టీడీపీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ధర్మవరం సుబ్బారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ కంచి కృష్ణ, కలవకుంట సుధా సునీల్ సింగ్, పట్నం కవిత, కంచి కిరణ్, కొత్తూరు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ నుంచి 25 కుటుంబాలు టీడీపీలో చేరిక

### పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి, (చైతన్యరథం): పుట్టపర్తి మండలం అమ గొండ పాల్యం పంచాయతీలో ఎమ్మెల్యే పల్లి సింధూర రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ఏడాదిలో చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కరపత్రాలు ద్వారా వెల్లడించారు. అమగొండ పాళ్యం పంచాయతీకి బుధవారం విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి గ్రామస్తులు డప్పు వాయిద్యాలు వాయిస్తూ టపాసులు కాలుస్తూ అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి పాలన సాగుతోందని అన్నారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే 90 శాతం హామీలను నెరవేర్చిందని తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వమని పేదల సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే ప్రజలకు వెల్లడించారు. ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని జీవితాంతం



గుర్తు పెట్టుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వైసిపి నుంచి 25 కుటుంబాలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సమక్షంలో తెదేపా కండువా కప్పుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిన వారిలో యానాది శ్రీనివాసులు, జరిపోతుల నరసింహుడు ఆవులపల్లి నరసింహుడు మహేష్ నిమ్మలపల్లి మల్లికార్జున గంగాధరమ్మ వరలక్ష్మి గణేష్ గంగాద్రి జయరాం రామ్ లక్ష్మమ్మ రాఘవయ్య చినరాయుడు హారిక చంద్రకళ శ్రీనివాసులతోపాటు పలువురు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సమక్షంలో టిడిపి కండువా వేసుకొని పార్టీలోకి చేరారు. తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిడిపిలోకి చేరినట్లు వారి పేర్కొన్నారు. అంతకుముందు ఆమ గొండ పాలెం నగర వనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. నగరవణంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్కు నర్సరీలను పరిశీలించి గ్రామస్తులను అభినందించారు. ప్రభుత్వ సెలవు దినాల్లో విద్యార్థులు ఉద్యోగస్తులు ప్రజలు అమగొండ పాలెం చిల్డ్రన్స్ పార్కును సందర్శించి ఆనందంగా గడపాలని ఎమ్మెల్యే బాల సింధూర రెడ్డి ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో పుట్టపర్తి టిడిపి మండల కన్వీనర్ కొండూరు విజయ్ కుమార్ టిడిపి సీనియర్ నాయకులు శ్రీరామ్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, కృష్ణ, బాబు, సర్పంచ్ శ్రీనివాసులు, గంగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాకే శ్రీనివాసులు వెంకటరెడ్డి లక్ష్మీనారాయణ వెంకటరమణ చెన్నకేశవులు రమేష్ టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్యాపిలి మండలంలోని ఏనుగుమర్రి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి



ఆత్మకూరు మున్సిపాలిటీ 5వ వార్డు నీలితోట్ల వీధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించి, కాలనీవాసుల ఇళ్లవద్దకు వెళ్ళి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

# సీఎం చంద్రబాబు మంచితనాన్ని అలుసుగా తీసుకుంటున్నారు

### వైసీపీ నేతలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరిక

సీఎం చంద్రబాబు సాఫ్ట్ కార్నర్ తో ఉండటం వలనే వైసీపీ నాయకులు రెచ్చిపోతున్నారని, ఒక మహిళా ఎమ్మెల్యే గురించి కనీసం ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని వైసీపీ మాజీ ఎమ్మెల్యే తీరుపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నారాయణపురం పంచాయతీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల నుంచి మంచి స్పందన.. సంక్షేమ పథకాల అమలు తీరుపై హర్షం వ్యక్తమయింది.గతంలో డంపింగ్ యార్డ్ తరలించకపోతే ఎన్నికల్లో పోటీ చేయనన్న అనంత వెంకట్రామిరెడ్డి సిగ్గు లేకుండా ఎన్నికల్లో



పోటీ చేశారన్నారు. అంత పెద్ద మనిషి మాట ఇచ్చి తప్పడం వైసీపీ దీన పరిస్థితికి అద్దంపడుతోందన్నారు. అక్టోబర్ 2 నాటికి తాము డంపింగ్ యార్డ్ తరలిస్తామని ఎమ్మెల్యే ప్రసాద్ చెప్పారు. 750కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతామన్నారు. 80కోట్ల నడిమి వంక, మరుక వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మిస్తామన్నారు. పీఏబిఆర్ నీరు నారాయణపురం గ్రామానికి తీసుకొస్తామన్నారు. 6కోట్లతో సీసీ రోడ్లు వేశామన్నారు. మరో రెండు కోట్లతో రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. వచ్చే 10ఏళ్లలో ఏపీని నెంబర్-1 గా మారుస్తామన్నారు. వైసీపీ నాయకులు గతంలో ఎలా మాట్లాడారో..ఇప్పుడు అలానే మాట్లాడుతున్నారన్నారు. మహిళా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాబ కేవలం మా నాయకుడు సాఫ్ట్ కార్నర్ వలనే మీరు ఇలా రెచ్చిపోతున్నారన్నారు.

మా నాయకుడు కక్షలు కార్పణ్యాలకు వెళ్లవద్దని చెబుతున్నారు

మాకు చీము నెత్తురు ఉంది.. మాకు ఒకసారి పర్మిషన్ ఇస్తే పరిస్థితి వేరేలా ఉంటుందన్నారు. వారి నాయకుడు జగన్ ఎలా ప్రవర్తిస్తాడో ఆపార్టీ వాళ్లు కూడా అలానే ఉంటున్నారన్నారు. వారి తీరు మారకపోతే ప్రజలతో పాటు మేము కూడా బుద్ధి చెప్పాల్సి ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు.

# కదిరి నృసింహాలయాభివృద్ధికి ప్రణాళిక

### పాల్గొన్న ఎమ్మెల్యే ప్రసాద్, అధికారులు, అర్చకులు

కదిరి, (చైతన్యరథం): పట్టణం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం కింద ఆగమ శాస్త్రం ద్వార శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం సుందరీకరణకు, భృగతీర్థం (కోనేరు), సుందరీకరణకు చేయవలసిన అభివృద్ధి పనుల పై తీసుకోవలసిన చర్యలపై ఆలయ అర్చకులు, పురప్రజల పెద్దలతో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ వి.వి.ఎస్.శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ఎమ్మార్వో మురళి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా హుషారుగా ఇంటింటికీ టీడీపీ

మడకశిర, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా చేపట్టిన "సుపరిపాలన-తొలిఅడుగు" కార్యక్రమం ప్రచారం హెూరెత్తుతోంది. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ఇంటింటి ప్రచారం శరవేగంగా, జోరుగా సాగుతోంది. ఒకవైపు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎమ్మెస్ రాజు ప్రచారం నిర్వహిస్తుండగాఆయన సతీమణి ఉమాదేవిగారు నేను సైతం అంటూ ప్రచార కార్యక్రమంలో దూసుకుపోతున్నారు. రాష్ట్రప్రజలకు అవసరమైన పరిపాలన, కూటమి పాలనలో అందుతోందని, సుపరిపాలనలో తొలిఅడుగు పూర్తిచేశామని మడకశిర పట్టణంలో ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. మడకశిర పట్టణంలో 16, 17వ వార్డుల్లో ఈరోజు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఇచ్చిన హామీలు అమలు చేయడం, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉమాదేవిగారి వెంట మడకశిర నియోజకవర్గ పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు మున్సిపల్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాధ, కౌన్సిలర్ నరసింహరాజా, నాగేంద్ర, టీడీపీ పట్టణ అధ్యక్షులు నాగరాజు, ప్రధానకార్యదర్శి తిమ్మరాజు, క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున కదంతొక్కారు. సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో, ఇంటింటికీ నిర్వహించారు.



# ప్రజా సంక్షేమం, అభివృద్ధి టీడీపీకి రెండు కళ్ళు

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మార్కాపురం, (చైతన్యరథం): ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు " కార్యక్రమంలో భాగంగా మార్కాపురం పట్టణం లోని 4 వ వార్డ్ లో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలోని తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని వివరించారు. ఎన్టీఆర్



భరోసా పెన్షన్లతో వృద్ధులు వితంతువులకు నెలకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు, కిడ్నీ కాలేయం తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు 10000 రూపాయలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15వేల రూపాయలు గా మొత్తం గా రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. తమ ఎలక్షన్ల హామీ అయినటువంటి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నారని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించబోతున్నారని అన్నారు. రైతు సంక్షేమం కొరకు కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు.గత వైసిపి పాలకులు పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని, ఇంకా 4000 కోట్లు ఖర్చు చేస్తేనే ఆ ప్రాజెక్టు పూర్తి అవుతుందని త్వరలోనే ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తామని అన్నారు. త్వరలోనే ప్రత్యేక మార్కాపురం జిల్లా సకారం చేస్తామని అన్నారు. టిడిపి శ్రేణులు వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తీపి కొట్టాలని కార్యకర్తలకు సూచించారు.

# అమిత్ షా నోట రిటైర్మెంట్ మాట

### సహకార సంఘాల మహిళలతో మాటా మంతీ



తనకు ఇష్టమైన, కలిసొచ్చిన సహకార వాతావరణంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాజీవనం నుంచి వైదొలిగిన అనంతరం తన భవిష్యత్ ప్రణాళికపై స్పష్టత ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెడతానని చెప్పారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల సహకార సంఘాల మహిళలతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

"రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాయించాలని నిర్ణయించుకున్నా. రసాయన ఎరువులతో పండించే పంటలతో వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శరీరాన్ని వ్యాధులకు దూరంగా ఉంచడంతోపాటు వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుంది" అని అమిత్ షా పేర్కొన్నారు. సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. "హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ముఖ్యమైన శాఖ ఇచ్చారని అందరూ అన్నారు. కానీ, సహకారశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించినప్పుడు మాత్రం, హోంశాఖ కంటే పెద్ద శాఖ ఇచ్చారని నేను భావించా. ఎందుకంటే ఈ శాఖ దేశంలోని రైతులు, పేదలు, గ్రామాలు, పశుసంపద కోసం పనిచేస్తుంది" అని కేంద్ర మంత్రి వివరించారు.

# ఆమెకు ప్రాణ భిక్ష లభించేనా?

### నిమిషకు ముంచుకొస్తున్న మరణశిక్ష ఘడియలు




యెమెన్‌లో వ్యాపార భాగస్వామిని హత్య చేసిన కేసులో కేరళ నర్సు నిమిష ప్రియకు మరణశిక్ష పడిన విషయం తెలిసిందే. ఈ నెల 16న ఆమెకు శిక్ష అమలు చేయనున్నట్లు సమాచారం. మరి ఆమెకు మరణశిక్ష ఆగేనా..? ఆమెను కాపాడే అవకాశాలున్నాయా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. యెమెన్‌లో రెండు సమాంతర ప్రభుత్వాలు నడుస్తున్నాయి. ఒకటి ప్రపంచం గుర్తించిన ప్రెసిడెన్షియల్ కౌన్సిల్ కాగా.. మరొకటి హూతీ రెబెల్స్ నేతృత్వంలోని సుప్రీమ్ పొలిటికల్ కౌన్సిల్. ప్రెసిడెన్షియల్ కౌన్సిల్‌తో భారత ప్రభుత్వానికి దౌత్యపరమైన సంబంధాలు ఉన్నాయి. హత్య కేసులో నిమిషను ట్రయల్ కోర్టు దోషిగా తేల్చి, మరణశిక్ష విధించింది. హూతీల పాలనలో ఉన్న సుప్రీం జ్యుడిషియల్ కౌన్సిల్ 2023లో దానికి ఆమోదముద్ర వేసింది. ప్రపంచం గుర్తించిన ప్రభుత్వాధ్యక్షుడు రషద్ అల్ అలిమి ఈ మరణ శిక్షకు ఆమోదం తెలిపారని కొన్ని కథనాలు వెల్లడయ్యాయి. కానీ దిల్లీలోని యెమెన్ దౌత్యకార్యాలయం మాత్రం ఈ కేసు హూతీల ఆధీనంలో ఉందని తెలిపింది.

ఆమెను కాపాడేందుకు భారత్ ప్రయత్నిస్తున్నప్పటికీ హూతీలతో అధికారిక దౌత్య సంబంధాలు లేని కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. యెమెన్‌లోని చాలా ప్రాంతాలు ఈ గ్రూప్ నియంత్రణలో ఉన్నాయి. "నిమిషకు మరణశిక్ష పడిన దగ్గర నుంచి ఈ కేసును నిశితంగా పరిశీలిస్తున్నాం. యెమెన్ అధికారులు, ఆమె కుటుంబ సభ్యులతో నిత్యం సంప్రదింపులు జరుపుతున్నాం. సాధ్యమైన అన్ని రకాల సహకారాన్ని అందిస్తున్నాం" అని భారత అధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు.

గత ఏడాది నిమిష తల్లి ప్రేమకుమారి యెమెన్ వెళ్లారు. తన కుమార్తెను కాపాడుకునేందుకు ఆమె చేసిన ప్రయత్నాలు మధ్యలోనే ఆగిపోయాయి. మృతుడి (తలాల్ అదిబ్ మెహది) కుటుంబానికి కొంత మొత్తం పరిహారం చెల్లిస్తే నిందితులను క్షమించి వదిలేసే అవకాశం యెమెన్లో ఉంది. దీంతో ప్రియా కుటుంబం దాదాపు 40 వేల డాలర్లను (రూ.34,20,000) మెహది కుటుంబానికి ఇచ్చేందుకు సమీకరించింది. బాధితుడి కుటుంబంతో చర్చలు జరిపేందుకే భారత దౌత్య కార్యాలయం ఏర్పాటుచేసిన న్యాయవాది అబ్దుల్ అమీర్ 20వేల డాలర్లు డిమాండ్ చేశాడని నిమిష ప్రియా తల్లి ప్రేమకుమారి ఆరోపించారు. కొన్ని నివేదికల ప్రకారం.. నిమిష కుటుంబం రూ.8.5 కోట్లు చెల్లించడానికి ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. అయితే హత్యకు గురైన వ్యక్తి కుటుంబం ఎంత మొత్తం ఆశిస్తుందో అన్న అంశంపై స్పష్టత లేదు.

# ప్రాణనష్ట నివారణకు ఈత తరగతులు

### చదువుల్లో మాదిరిగానే కేజీ టూ పీజీ అమలు -పడవ మునక మరణాలను చూసి చలించిన మానవతావాది సంకల్పం



ఓ పడవ ప్రమాదం ఆయన్ను తీవ్రంగా కలచివేసింది. ఆ దుర్ఘటనలో 45 మంది మృతి చెందడం చూసి చలించిపోయారు. ఈ క్రమంలోనే భవిష్యత్తులో నీటి ప్రమాదాల సమయంలో ప్రాణనష్టాన్ని నివారించాలనే లక్ష్యంతో 'ఈత తరగతులకు' శ్రీకారం చుట్టారు. దాదాపు 16 ఏళ్లలో ఏకంగా 15 వేలమందికి పైగా శిక్షణ అందించారు. అదీ ఉచితంగానే. ఆయనే కేరళకు చెందిన సాజీ వళసేరిల్ (61). చదువుల్లో ఎల్కేజీ, యూకేజీ నుంచి పీహెచ్‌డీ వరకు మాదిరిగానే స్విమ్మింగ్ ట్రైనింగ్‌లోనూ ఇదే తరహా విధానాన్ని అమలు చేయడం ఆయన ప్రత్యేకత.

కేరళలోని ఆళువాలో ఓ ఫర్నీచర్ దుకాణం నిర్వహించే సాజీ, ఆరేళ్ల వయసులో తన తండ్రి నుంచి ఈత నేర్చుకున్నారు. 2007లో తన ఇద్దరు పిల్లలతోపాటు మరో ఇద్దరికి స్విమ్మింగ్ నేర్పించారు. పెరియార్ నదిని వారు విజయవంతంగా ఈదడంతో.. ఆయన శిక్షణ గురించి అందరికీ తెలిసింది. దీంతో ఈత క్లాసుల కోసం ఆయన వద్దకు స్థానికుల రాక పెరిగింది. ఈ క్రమంలోనే 2009లో తెక్కడి కొలనులో ఓ బోటు మునిగిపోయి 45 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో చలించిపోయిన ఆయన పూర్తిస్థాయిలో శిక్షణ ప్రారంభించారు..

**ఉదయం 4.30కు తరగతులు ప్రారంభం**

పెరియార్ నదిలోని 'మణప్పురం కడవు'లో ఉదయాన్నే 4.30 గంటలకు స్విమ్మింగ్ తరగతులు మొదలవుతాయి. రోజూ రెండు బ్యాచ్‌లుగా వెయ్యి మంది శిక్షణ పొందుతుంటారు. దీని కోసం ఆయన పకడ్బందీ విధానాన్ని రూపొందించారు. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారు గ్రూప్ లీడర్లుగా వ్యవహరిస్తూ కొత్తవారిని పర్యవేక్షిస్తుంటారు. శ్రేయోభిలాషులు, దాతల సాయంతో టాయిలెట్లు, దుస్తులు మార్చుకునే గదుల వంటివి ఏర్పాటు చేశారు. అంబులెన్సు, బోటును కూడా అందుబాటులో ఉంచారు. తరగతులు ఉచితమైనప్పటికీ, నెలకు రూ.100 చొప్పున స్వచ్ఛందంగా చెల్లించొచ్చు.

ఈత శిక్షణలో ప్రతి దశకు చదువుల్లో మాదిరిగానే కేజీ నుంచి పీహెచ్‌డీ వరకు పేర్లు పెట్టారు. 'కేజీ'లో భాగంగా నీళ్లలో ఒక నిమిషం పాటు ఊపిరి బిగపట్టడం నుంచి శిక్షణ మొదలవుతుంది. ఎల్కేజీ, యూకేజీ నుంచి డిగ్రీ, పీజీ పూర్తయ్యేసరికి నీళ్లలో చాలాసేపు శ్వాస బిగపట్టడం, చాలాదూరం ఈత కొట్టడం, రెస్క్యూ ట్యూబ్‌ల వినియోగం, నది అడుగుభాగం నుంచి ఇసుకను తీసుకురావడం వంటివి నేర్చుకుంటారు. పీహెచ్‌డీ పూర్తి చేయాలంటే గంటపాటు ఆగకుండా ఈత కొట్టాల్సిందే. తుది పరీక్షలో భాగంగా మండపం కడవులో 750 మీటర్ల వెడల్పయిన నదిని సగం వరకు ఈది.. వెనక్కి రావాల్సి ఉంటుంది.

జీవితంలో అతి ముఖ్యమైన నైపుణ్యాల్లో 'ఈత' ఒకటి. అయినప్పటికీ చాలామంది విస్మరిస్తుంటారన్న విషయాన్ని గుర్తెరిగిన సాజీ.. విద్యార్థుల్లో ఈ మేరకు స్ఫూర్తి నింపుతుంటారు. నిబద్ధతతో కూడిన ఆయన శిక్షణతో అనేక మంది జీవితాల్లో సానుకూల మార్పులు వచ్చినట్లు చెబుతుంటారు. తమ పిల్లల్లో ఫోన్ వాడకం కూడా తగ్గిందని తల్లిదండ్రులు తన దృష్టికి తీసుకొచ్చినట్లు సాజీ తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలూ శిక్షణ పొందుతున్నారని, వారిలో ఒకరు ఇటీవల పెరియార్ నదిని విజయవంతంగా ఈదారని గర్వంగా చెప్పారు.

# ఎన్నికలవేళ ఓటర్లజాబితాల గోల

### ఈసీ సమగ్ర సవరణ ప్రక్రియపై విపక్షాల గగ్గోలు



బిహార్లో అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఎన్నికల సంఘం ప్రారంభించిన ఓటర్ల జాబితా సవరణ అంశం స్థానిక రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించింది. అనర్హులు, నకిలీ ఓటర్లతోపాటు విదేశీయులను ఈ జాబితా నుంచి తొలగించేందుకే ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టినట్లు ఈసీ చెబుతోంది. అయితే, ఈ జాబితాలోకి బయటి పౌరులు ఎలా వచ్చారన్నదే అసలైన ప్రశ్న. ఓటరు నమోదుకు ఉపయోగించే ఫాం- 6లోని నిబంధనలే ఇందుకు కారణంగా కనిపిస్తున్నాయి.

18 ఏళ్లు నిండిన భారత పౌరులు తాము నివాసముంటున్న ప్రాంతంలోనే ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు ఫాం-6 ఉపయోగపడుతుంది. ఓటర్ల నమోదు నిబంధనలు-1960 ప్రకారం రూపొందించిన ఈ దరఖాస్తులోని అంశాలపై ఇప్పుడు వివాదం నడుస్తోంది. దీని ప్రకారం దరఖాస్తుదారులు భారతీయులమని నిరూపించుకునేందుకు ఎలాంటి డాక్యుమెంట్లు అందించాల్సిన అవసరం లేదు. పుట్టినతేదీ, నివాసం ధ్రువీకరణ పత్రాలతోపాటు స్వీయ డిక్లరేషన్ ఉంటే సరిపోతుంది. ఇదే అదనుగా భావించి అక్రమంగా వలసవచ్చిన వారు ఆధార్ సాయంతో ఓటరుగా నమోదు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇలా ఏళ్లతరబడి అనేకమంది ఓటు హక్కును పొందినట్లు అంచనా.

**2 కోట్ల మంది అక్రమ వలసదారులు..?**

భారత్‌లో దాదాపు 2కోట్ల మంది బంగ్లాదేశ్ అక్రమ వలసదారులు ఉన్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గతంలో హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న సమయంలో వెల్లడించారు. వీరంతా అక్రమ మార్గాల్లో దేశంలోకి ప్రవేశించారని, వీరికి సంబంధించి కచ్చితమైన డేటా సేకరించడం సాధ్యం కాదని అన్నారు. ఇలా అక్రమంగా ప్రవేశించి ఓటు హక్కు నుంచి పొందిన వారిని ఈ జాబితా నుంచి తొలగించాలనే వాదన ఉంది. ఇందుకోసం ఫాం-6తోపాటు కాకుండా ఎన్నికల ప్రక్రియను పునపరిశీలించాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

ఈ నేపథ్యంలో ఓటరు జాబితా నుంచి విదేశీయులను తొలగించేందుకు ఎన్నికల సంఘం బిహార్లో ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టింది. భారలో ఇటువంటి సవరణను సుమారు 20 ఏళ్ల క్రితం (2003-04) చేపట్టారు. అప్పటినుంచి అనుబంధ సవరణలు మాత్రమే చేపడుతున్నారు. దీంతో విదేశీయులను గుర్తించే అవకాశం లేకుండా పోయింది. అందుకే సమగ్ర సవరణలో అత్యంత కచ్చితత్వంతో ఓటరు ధ్రువీకరణను ఎన్నికల సంఘం చేపడుతోంది. బిహార్ లో 7.90 కోట్ల మంది ఓటర్ల నుంచి వివరాలు సేకరించే పనిలో నిమగ్నమైన ఈసీ.. ఇప్పటికే 36 శాతం 2.88 కోట్ల మంది నుంచి సంబంధిత దస్త్రాలు సేకరించినట్లు సమాచారం.

**ఆధార్‌పై వివాదం**

ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా పౌరసత్వాన్ని నిరూపించుకునేందుకు పదో తరగతి, జనన ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్టు వంటి 11 రకాల డాక్యుమెంట్లలో ఏదైనా ఒకదాన్ని చూపెట్టాలని ఎన్నికల సంఘం పేర్కొంది. అయితే, ఇందులో ఆధార్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి లేకపోవడం వివాదానికి కారణమైంది. ఈసీతోపాటు యూఐడీఏఐ కూడా. ఆధార్ కేవలం ఐడీ ప్రూఫ్ మాత్రమేనని, పౌరసత్వాన్ని నిరూపించుకోవడానికి కాదని పేర్కొంది.

మహారాష్ట్రలో మాదిరిగానే బిహార్లో ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. తమకు అనుకూలమైన వారి ఓట్లు మాత్రమే జాబితాలో ఉండేలా మార్పులు చేస్తున్నారని ఆరోపిస్తూ ఈ విషయంపై సుప్రీంకోర్టునూ ఆశ్రయించాయి. ముఖ్యంగా 11 గుర్తింపు పత్రాల్లో ఆధార్ వంటివి లేకపోవడాన్ని సవాల్ చేశాయి. అంతేకాకుండా ఎన్నికలకు కొద్ది రోజుల ముందే ఈ ప్రక్రియను చేపట్టడాన్ని తప్పుపడుతున్నాయి.

# కనిపిస్తే కాల్చేయండి

## - షేక్ హసీనా ఆడియో కలకలం

బంగ్లాదేశ్‌లో గతేడాది రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నిరసనలు చెలరేగిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో నిరసనకారులను కట్టడి చేసేందుకు దేశ ప్రధానిగా ఉన్న షేక్ హసీనా పోలీసులకు జారీ చేసిన ఆడియో ఒకటి తాజాగా లీక్ అయింది. బీబీసీ వార్తా సంస్థకు చెందిన పత్రాలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నట్టు పలు మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. లీకైన ఆడియో ప్రకారం.. ఒక సీనియర్ పోలీసు అధికారికి హసీనా ఈ ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. నిరసనకారులను కట్టడి చేయడానికి ప్రాణాంతకమైన ఆయుధాలను వినియోగించాలని ఆమె సూచించారు. అంతేకాక, వారు ఎక్కడ కనిపించినా కాల్చేయాలని ఆదేశించారు. గతేడాది జులై 18న ఢాకాలోని తన అధికార నివాసం గణభబన్ నుంచి ఆమె ఈ ఆదేశాలిచ్చినట్టు సమాచారం. ఇది జరిగిన కొన్ని గంటల తర్వాత నిరసనలను కట్టడి చేసేందుకు పోలీసు అధికారులు పలు ఆయుధాలు ఉపయోగించినట్టు బీబీసీ పత్రాలు వెల్లడిస్తున్నాయి.



బంగ్లాలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా అల్లర్లు చోటుచేసుకున్నాయి. దీని కారణంగా 1,400 మంది ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. ఈ నిరసనల నేపథ్యంలోనే హసీనా ప్రభుత్వం కుప్పకూలిపోయింది. దీంతో పదవీచ్యుతురాలైన ఆమె.. స్వదేశాన్ని వీడి భారత్‌కు వచ్చి రహస్య ప్రాంతంలో నివసిస్తున్నారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలో బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. అప్పటినుంచి హసీనాను స్వదేశానికి రప్పించాలని ఆ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు.. ఆమెపై స్వదేశంలో అనేక కేసులు నమోదయ్యాయి. ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రిబ్యునల్ హసీనాకు ఆరు నెలల జైలు శిక్ష వేసింది. కోర్టు ధిక్కరణ కేసులో ఈ తీర్పు వెలువరించింది.

## టిబెట్‌లో మీ జోక్యం తగదు

# అమెరికాకు చైనా హెచ్చరిక



దలైలామా వారసుడి విషయంపై ఇటీవల తీవ్రస్థాయిలో చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టిబెట్ విషయంలో అమెరికా జోక్యాన్ని చైనా తప్పుబట్టింది. ప్రస్తుత దలైలామా 90వ పుట్టినరోజు సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రూబియో చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బీజింగ్ ఈ హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. దలైలామాకు రూబియో శుభాకాంక్షలు తెలిపారు. టిబెట్‌కు నాయకుడిగా ప్రపంచంలో ఐక్యత, శాంతి, కరుణను ప్రచారం చేస్తున్నందుకు ప్రశంసించారు. ఈ సందర్భంగా టిబెట్ ప్రజలకు తమ ఆధ్యాత్మిక నాయకుడిని ఎన్నుకునే స్వేచ్ఛ, మతపరమైన గుర్తింపు కాపాడుకునే హక్కు వారికి ఉంటుందన్నారు. ఈ వ్యాఖ్యలను సహించలేని చైనా మండిపడింది. చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ.. 'దలైలామా మతం ముసుగులో చైనా వ్యతిరేక వేర్పాటువాద కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. ఆయనకు టిబెట్ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే, ఈ ప్రాంత భవిష్యత్తును నిర్ణయించే హక్కు లేదు. ఈ విషయంలో అమెరికా జోక్యం చేసుకోవడం తగదు. ఇది ఒక సున్నితమైన అంశమని యూఎస్ గుర్తుంచుకోవాలి' అని పేర్కొన్నారు. ఈసందర్భంగా అమెరికా వేర్పాటువాదాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. భవిష్యత్తులో తన వారసత్వం కొనసాగుతుందని ఇటీవల దలైలామా పేర్కొన్న సంగతి తెలిసిందే. ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని, గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టు మాత్రమే వారసుడిని గుర్తిస్తుందని, మరెవరికీ ఈ విషయంలో జోక్యం చేసుకునే అధికారం లేదని పరోక్షంగా చైనాకు తేల్చి చెప్పడం తెలిసిందే.

# టెక్సాస్‌ను వణికిస్తున్న వరదలు

### కళ్లముందే కొట్టుకుపోతున్న ఇళ్లు - మృతుల సంఖ్య 109కి చేరిన వైనం



అమెరికాలోని టెక్సాస్‌ను ఆకస్మిక వరదలు వదల్లేదు. వరదల బీభత్సం కారణంగా ఇప్పటికి 109మందికి పైగా చనిపోయారు. మరోవైపు రుయిడోసోలోనూ ఆకస్మిక వరదలు ముంచెత్తుతున్నాయి. దీంతో అధికారులు అక్కడ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. వరద నీటి ప్రవాహానికి పలు ఇళ్లు కొట్టుకుపోయాయి. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. రుయిడోసోలో ఆకస్మిక వరదల నేపథ్యంలో యూఎస్ నేషనల్ వెదర్ సర్వీస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. వరదల్లో అనేకమంది ప్రజలు చిక్కుకుపోయారని మేయర్ లిన్ క్రాఫోర్డ్ పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని, ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని వెల్లడించారు. రియో రుయిడోసో నది 20 అడుగులకంటే ఎక్కువ ఎత్తులో ప్రవహిస్తుందన్నారు. ఈ క్రమంలో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచించారు. ఇక, వరద నీటి ప్రవాహానికి పలు ఇళ్లు కొట్టుకుపోయాయి. ఇళ్లు కొట్టుకుపోతున్న వీడియోను ఎవరో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ వీడియో అక్కడి వరద తీవ్రతను కళ్లకు కట్టింది.

**160 మంది ఆచూకీ గల్లంతు**

ఇక, వరదల కారణంగా టెక్సాస్లో 109 మంది ప్రాణాలు కోల్పోయారని గవర్నర్ గ్రెగ్ అబాట్ తెలిపారు. 160 మంది ప్రజల ఆచూకీ తెలియరాలేదని వెల్లడించారు. గ్వాడలూప్ నది పరివాహక ప్రాంతంలో వేసవి శిబిరాలకు వెళ్లినవారిలో ఎంతమంది కనిపించకుండా పోయారో స్పష్టత రాలేదన్నారు. వరద ప్రభావం నేపథ్యంలో గల్లంతైనవారు ప్రాణాలతో బయటపడతారనే ఆశలు సన్నగిల్లుతున్నాయన్నారు.

# పరువు తీసుకున్న పాక్

**- ఉగ్రవాదిని సాధారణ వ్యక్తేనన్న మాజీ విదేశాంగ మంత్రి**

**- ఫ్యాక్ట్ చెక్‌లో అడ్డంగా దొరికిపోయిన వైనం..**

అంతర్జాతీయ ఉగ్రవాదిని 'సాధారణ వ్యక్తి'గా వెనకేసుకొచ్చి పరువు పోగొట్టుకున్నారు పాకిస్థాన్ మాజీ విదేశాంగ మంత్రి హీనా రబ్బానీ ఖర్. ఓ టీవీ షో వేదికగా ఆమె ఇచ్చిన సమాధానానికి.. కెమెరా ఎదుటే ఫ్యాక్ట్ చెక్ చేయడంతో ఆమె పరువు పోయింది. హీనా రబ్బానీ అల్ జజీరా ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టడంతో చనిపోయిన ఉగ్రవాదుల అంత్యక్రియలకు ఉగ్రవాది హఫీజ్ అబ్దుల్ రవూఫ్ నేతృత్వం వహించాడు. అతడిని అమెరికా అంతర్జాతీయ టెర్రరిస్టుగా ప్రకటించింది. కానీ, హీనా రబ్బానీ మాత్రం ఈ అంశంపై మాట్లాడుతూ "మీరు ఉగ్రవాది అంటూ ఆధారాల్లో చూపెడుతున్న వ్యక్తి... మీరు అనుకొంటున్న ఉగ్రవాది కాదు. పాకిస్థాన్‌లో లక్షలమంది అబ్దుల్ రవూఫ్‌లు ఉన్నారు" అని పేర్కొన్నారు. దీంతో ఇంటర్వ్యూ చేస్తున్న జర్నలిస్టు స్పందిస్తూ.. అంత్యక్రియల సందర్భంగా విడుదల చేసిన ఫొటో ఫేక్ అని చెప్పలేదని గుర్తుచేశారు. అంతేకాదు.. ఆ వ్యక్తి ఓ రాజకీయ పార్టీకి చెందినవాడని.. అతడి నేషనల్ ఐడీ నెంబర్‌ను కూడా విడుదల చేశారని గుర్తుచేశారు. ఆ నేషనల్ ఐడీ.. అమెరికా ఉగ్ర జాబితాలో వెల్లడించిన ఐడీ ఒకటేనని సదరు జర్నలిస్టు హీనాకు వివరించారు. ఈ పరిణామాలతో అవాక్కైన పాక్ నేత సర్దిచెప్పుకొనేందుకు ప్రయత్నించారు. పాక్ సైన్యం అంత్యక్రియలకు వచ్చిన రవూఫ్‌ను వెనకేసుకొచ్చింది. కానీ.. అమెరికా ఆంక్షల జాబితాలోని వ్యక్తి అతను కాదని బుకాయించారు. దీంతో ఆ వ్యక్తి నేషనల్ ఐడీ నెంబర్, అమెరికా ప్రకటించిన ఉగ్రవాది నెంబర్ ఒకటేనన్న విషయాన్ని మరోసారి గుర్తుచేశారు. పాక్ ఐఎస్ఐ ప్రజాసంబంధాల విభాగం మాత్రం భారత్ చెబుతున్న రవూఫ్ అతడు కాదన్న విషయాన్ని వెల్లడించిందని హీనా తెలిపారు.



పాకిస్థాన్‌లోని మురీద్కేలోని లష్కరే శిబిరంపై జరిగిన దాడిలో మృతిచెందిన వారికి నిర్వహించిన అంత్యక్రియల్లో అబ్దుల్ రవూఫ్ పాల్గొన్నాడు. ఈ ఫొటో వైరల్ కాగానే పాక్ సైన్యానికి చెందిన ఐఎస్పీఆర్ డీజీ అహ్మద్ షరీఫ్ స్పందించారు. ఫొటోలోని వ్యక్తి అబ్దుల్ రవూఫ్ కాదని.. పాక్ రాజకీయ పార్టీ నేత అని వెల్లడించారు. అతడికి ముగ్గురు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నట్టు పేర్కొన్నారు.

# నెలాఖరులో యూకేకు మోదీ?

### ఎఫ్టీఏలపై రెండు దేశాల సంతకాలకు ఛాన్స్



ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల చివర్లో యూకేలో పర్యటించే అవకాశాలున్నాయి. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై అధికారికంగా సంతకం చేయడం, రక్షణ, భద్రతా రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను విస్తరించుకునే చర్యల్లో భాగంగా ప్రధాని మోదీ.. యూకేలో పర్యటించనున్నట్టు దౌత్యవర్గాలు వెల్లడించాయి. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన కోసం తేదీలను ఖరారు చేసే ప్రక్రియలో ఇరువర్గాలు ఉన్నాయని దౌత్యవర్గాలు తెలిపాయి. జులై చివరివారంలో లేదా ఆగస్టు తొలివారంలో మోదీ పర్యటన ఉండే అవకాశం ఉన్నట్టు వెల్లడించాయి. తొలుత యూకే ప్రధాని కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటిస్తారని సంకేతాలు వెలువడ్డాయి. అయితే.. ఈ ఏడాది చివరిలో ఆయన పర్యటన ఉండే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. గత మే నెలలో భారత్-యూకేల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. మూడేళ్ల చర్చల ఫలితంగా ఇటీవల భారత్, యునైటెడ్ కింగ్‌డమ్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్టీఏ) కుదిరింది. తద్వారా యూకేలో భారతీయ వస్తుసేవలకు మార్కెట్ పెరగనుంది. అలాగే ఇండియాలో బ్రిటిష్ కంపెనీల ఉత్పత్తులు, సేవల లభ్యత అధికంకానుంది. ఎఫ్టీఏ వల్ల రెండు దేశాల్లో ఉద్యోగాలు, అభివృద్ధి రేటు, ఎగుమతులు పెరుగుతాయి. ఈ ఒప్పందం మూలంగా యూకేకు భారత్ ఎగుమతి చేసే వివిధ రకాల సరుకుల్లో 99శాతం వాటిపై సుంకాలు (టారిఫ్‌) రద్దవుతాయి. అలాగే ఇండియాకి యూకే ఎగుమతి చేసే 90శాతం ఉత్పత్తులపై సుంకాలను తగ్గిస్తారు. ఐరోపా సమాఖ్య (ఈయూ) నుంచి 2020లో విడివడిన (బ్రెగ్జిట్) దగ్గరనుంచి ఇతర దేశాలతో ఎఫ్టీఏలు కుదుర్చుకోవడానికి యూకే ప్రాధాన్యమివ్వసాగింది. ఇటీవలే అమెరికాతో నేరుగా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంది. బ్రెగ్జిట్‌వల్ల మొదట్లో బ్రిటన్‌కు భారత ఎగుమతులు తగ్గినా.. తరవాత నెమ్మదిగా పుంజుకున్నాయి. అటువైపునుంచి దిగుమతులూ పెరిగాయి. తాజా ఎఫ్టీఏ వల్ల ద్వైపాక్షిక వాణిజ్యం విస్తరిస్తుంది.

# భారీగా తగ్గిన చదువుల వీసాలు

### అమెరికాకు వెళ్లడానికే ఆలోచిస్తున్న విద్యార్థులు



భారతీయ విద్యార్థులు ఈసారి చాలాతక్కువ సంఖ్యలో వీసాలు తీసుకున్నట్టు అమెరికా విదేశాంగశాఖ డేటా వెల్లడిస్తోంది. గతేడాది మార్చి-మే మధ్య సీజన్‌తో పోలిస్తే ఇది 27 శాతం తక్కువ. వాస్తవానికి కొవిడ్ సీజన్ కన్నా ఇవి తక్కువ కావడం గమనార్హం. ఆగస్ట్/ సెప్టెంబర్ మధ్య సెమిస్టర్ ఉండటంతో సాధారణంగా విద్యార్థి వీసాలకు సంబంధించి మార్చి-జులై మధ్య సీజన్ చాలా బిజీగా ఉంటుంది. కానీ, ఈ ఏడాది మాత్రం మార్చి-మే మధ్యలో భారతీయ విద్యార్థులకు కేవలం 9,906 ఎఫ్-1 వీసాలు మాత్రమే జారీ అయ్యాయి. నిజానికి 2023-2024 సంవత్సరానికి విద్యాభ్యాసం కోసం అమెరికాకు వచ్చిన వారిలో భారతీయులు అగ్రస్థానంలో ఉన్నారు. గతంలో చైనీయులు టాప్‌లో ఉండగా.. వారిని మనవాళ్లు దాటేశారు. ఈ విషయం ఓపెన్ డోర్స్-2024 డేటా వెల్లడిస్తోంది. అంతర్జాతీయ విద్యార్థులపై ట్రంప్ కార్యవర్గం చర్యలకు ఉపక్రమించడం, పాలస్తీనాకు మద్దతు ఆందోళనల్లో పాల్గొన్న పలువురు విద్యార్థుల వీసాలు రద్దు చేయడంవంటి చర్యలు విద్యార్థులను ఆలోచింపజేశాయి. అక్కడ చర్యలను ఎదుర్కొన్నవారిలో భారత విద్యార్థులూ ఉండటం గమనార్హం. దీనికితోడు మే 27-జూన్ 18 వరకు కఠినమైన సోషల్ మీడియా వెట్టింగ్ ప్రక్రియ కోసం రెండు వారాలు వీసా అప్లికేషన్లను నిలిపివేయడం సంఖ్య తగ్గడానికి కారణమయ్యాయి.

చైతన్య రథం
# సినిమా
గురువారం 10 జులై 2025


## ఎవరది ఎవరది.. అంటున్న వీరమల్లు



పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందిన హిస్టారికల్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు'. నిధి అగర్వాల్ కథానాయిక. జ్యోతికృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందిన చిత్రం జులై 24న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం తాజాగా కొత్త పాటను విడుదల చేసింది. 'ఎవరది ఎవరది' అంటూ సాగే ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి స్వరాలు అందించారు. సాయిచరణ్, హైమత్, లోకేశ్వర్ ఆలపించారు. వీరమల్లు కోసం పవన్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే.



## జెఎస్‌కేపై వెనక్కి తగ్గిన సెన్సార్

కేంద్రమంత్రి, నటుడు సురేశ్ గోపి, నటి అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం –జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ. ఈ చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వడంపై ఇంతకాలం అభ్యంతరం వ్యక్తం చేసిన బోర్డ్.. ఇప్పుడు వెనక్కి తగ్గింది. ముందు చెప్పిన విధంగా 96 కట్స్‌వద్దని.. కేవలం రెండే మార్పులు చేయమని కోరింది. ఈ మేరకు సెన్సార్ బోర్డ్ తరపు న్యాయవాది కేరళ హైకోర్టులో తన వాదన వినిపించారు. సినిమా టైటిల్ విషయంలో చిన్న మార్పు చేయమని కోరారు. 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' అని కాకుండా ఇందులో హీరోయిన్ పేరుకు అద్దంపట్టేలా 'వి జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' లేదా 'జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'గా టైటిల్ మార్చమని సూచించారు. సినిమాలోని కోర్టు సన్నివేశంలో హీరోయిన్ పేరును మ్యూట్ చేయమని కోరారు. అలాకాని పక్షంలో ఇదే తరహా సన్నివేశాలు భవిష్యత్తులో వచ్చే అవకాశం ఉందని.. కొన్ని మతాలవారి సెంటిమెంట్స్‌ను అది ఇబ్బంది కలిగించవచ్చని వివరించారు. బోర్డు తరపు న్యాయవాది వాదనలు విన్న న్యాయస్థానం దీనిపై ఒక నిర్ణయానికి రావాలని, తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని చిత్రబృందాన్ని ఆదేశించింది.

### అసలు వివాదం ఏమిటంటే..:

థ్రిల్లర్ కథాంశంతో 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' చిత్రాన్ని ప్రవీణ్ నారాయణన్ రూపొందించారు. సత్యం ఎప్పటికైనా విజయం సాధిస్తుందనేది ఉప శీర్షిక. ఇందులో జానకిగా అనుపమ కనిపించనున్నారు. లాయర్‌గా ప్రముఖ నటుడు సురేశ్ గోపి నటించారు.కోర్ట్ రూమ్ డ్రామా మూవీ విషయంలో సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది.

సీతాదేవి మరో పేరు జానకి కావడం, సినిమాలో లైంగిక దాడికి గురైన మహిళ పాత్రకు ఆ పేరు పెట్టడం సమంజ సం కాదని చిత్ర బృందానికి తెలిపింది. సినిమా పేరు మార్చాలని కోరింది. అంతే కాకుండా, పలు కట్స్ సూచించింది. సెన్సార్ నిర్ణయంపై టీమ్ అభ్యంతరంవ్యక్తం చేసింది. జానకి అనే పేరు మారిస్తే.. సినిమాలో చాలా మార్పులు చేయాల్సి ఉంటుందని అది వీలుపడదని తెలిపింది. ఈ క్రమంలోనే సెన్సార్ జాప్యాన్ని వ్యతిరేకిస్తూ నిర్మాతలు కోర్టును ఆశ్రయించారు.

## ఆ ఎడిక్షన్‌నుంచి అలా బయటపడ్డా



మానసిక, శారీరక ఆరోగ్యానికి సంబంధించిన పలు అంశాలపై 'టేక్ 20 హెల్త్' వేదికగా అవగాహన కల్పిస్తున్నారు నటి సమంత. ఆయా రంగాలకు చెందిన నిపుణులను ఇంటర్వ్యూ చేయడమే కాకుండా తన జీవితానికి సంబంధించిన పలు అంశాలనూ అందులో పంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే కొన్ని రోజుల క్రితం బయోహ్యాకింగ్‌పై జరిగిన చిట్‌చాట్‌లో సమంత ఆసక్తికర విషయాన్ని బయటపెట్టారు. ఒకానొక సమయంలో మొబైల్‌కు తాను ఎంతగా ఎడిక్ట్ అయ్యారో చెప్పారు. ఫోన్ లేకుండా తాను ఉండలేకపోయేదానినని తెలిపారు. అదొక టాక్సిక్ రిలేషన్‌షిప్‌లా ఫీలయ్యానన్నారు. ఆ అలవాటును తాను ఏవిధంగా అధిగమించారో వెల్లడించారు. "వ్యక్తిగత జీవితానికి సంబంధించి నేను ఎన్నో మార్పులు చేసుకున్నాను. నాకంటూ ఒక ప్రత్యేకమైన రొటీన్ ఏర్పాటు చేసుకుని.. దానిని ఫాలో అవుతున్నా. అందుకు సంతోషంగా ఉన్నా. ఫోన్ విషయంలో మాత్రం తొలుత నన్ను నేను కంట్రోల్ చేసుకోలేకపోయా. ఫోన్ వాడకానికి బాగా అలవాటు పడ్డా. ఒకానొక సమయంలో ఇది కరెక్టేనా అని నన్ను నేను ప్రశ్నించుకున్నా. ఆ అలవాటు నుంచి బయటపడేందుకు డిజిటల్ డిటాక్స్ ఫాలో అయ్యా. ఎవరితోనూ మాట్లాడకుండా, ఫోన్ చూడకుండా, ఇతరులను కలవకుండా.. ఇలా సుమారు మూడు రోజులపాటు ఉండాలని నిర్ణయించుకున్నా. అలా కొన్ని రోజులపాటు పాటించిన తర్వాత ఎంతో మారా" అని సమంత తెలిపారు. సమంత ప్రస్తుతం నటిగానే కాకుండా నిర్మాత, వ్యాపారవేత్తగా రాణిస్తున్నారు. 'సాకి' దుస్తుల బ్రాండ్‌తోపాటు సీక్రెట్ ఆల్కమిస్ట్ అనే బ్యూటీ, కాస్మోటిక్స్, పర్సనల్ కేర్ సంస్థ సహ వ్యవస్థాపకురాలిగా వ్యవహరిస్తున్నారు.

## ఆ సినిమాలో నేనే హీరో..

మొదట అనుకున్న కథ ప్రకారం 'లాల్ సలామ్' సినిమాకు నేనే హీరో. అగ్ర కథానాయకుడు రజనీకాంత్‌ను అతిథి పాత్ర కోసమే అనుకున్నాం. తర్వాత పరిస్థితులు తారుమారయ్యాయి. సినిమా ఫలితాన్నీ అందుకోలేకపోయాం' అని గుర్తు చేసుకున్నారు హీరో విష్ణు విశాల్. "ముందు అనుకున్న కథ ప్రకారం సినిమాలో హీరో నేనే. 25 నిమిషాల అతిథి పాత్ర కోసమే రజనీకాంత్ సన్ను తీసుకున్నాం. కాకపోతే, అనివార్య కారణాల వల్ల స్క్రిప్ట్‌లో మార్పులు తప్పలేదు. అలా, ఆయన పాత్ర పొడిగించాం. గంటపాటు ఆయన స్క్రీన్‌పై కనిపించేలా మార్పులు చేశాం. ఆయన అభిమానిగా నేనూ సంతోషించా. కాకపోతే, ప్రేక్షకులే స్వాగతించలేదు. బాక్సాఫీస్ వద్ద సినిమా పరాజయమైంది" అని తెలిపారు. తన కెరీర్ గురించి మాట్లాడుతూ.. "సినిమాల్లోకి అడుగు పెట్టినప్పుడు ఒక నటుడిగా నన్ను ఎవరూ గుర్తించలేదు. నా సినిమాలను ఆదరించలేదు. అందుకు నేనెంతో బాధపడ్డా. ప్రతి ఏడాది టాప్ 20 చిత్రాల జాబితాను పరిశీలిస్తే అందులో నా సినిమా ఒక్కటైనా ఉంటుంది. కానీ, దానిని ఎవరూ ప్రశంసించలేదు. 'ఎఫ్ఐఆర్, 'మట్టి కుస్తీ' చిత్రాల తర్వాత ఇండస్ట్రీ నన్ను స్వాగతించింది" అన్నారు. రానా హీరోగా నటించిన 'అరణ్య' సినిమాలో తన రోల్ చాలా వరకూ ఎడిట్ చేశారన్నారు. అందుకు తాను బాధపడ్డానని.. దర్శకుడితో మాట్లాడలేదన్నారు. "అరణ్య'లో నా రోల్ చాలా ప్రత్యేకంగా ఉంటుంది. చివరి ఫ్రేమ్ వరకూ రోల్ ఉండేలా దర్శకుడు డిజైన్ చేశారు. అందులో రానా పాత్ర చనిపోవాల్సి ఉంది. కాకపోతే విడుదల ముందు మార్పులు చేశారు. ఐదు రోజుల్లో రిలీజ్ ఉందనగా.. నా పాత్రకు సంబంధించిన సన్నివేశాలను తొలగించేశారు. నాకు చెప్పకుండానే ఇదంతా చేశారు. అందుకు బాధపడ్డా. ప్రభు సాల్మన్‌తో మాట్లాడలేదు" అని గుర్తు చేసుకున్నారు.



## దంగల్.. నాకు పెద్ద స్ఫూర్తి

బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ నటించిన 'దంగల్' తనలో ఎంతో స్ఫూర్తినింపిందని కోలీవుడ్ దర్శకుడు ప్రేమ్‌కుమార్ అన్నారు. ఏదైనా సినిమా తెరకెక్కించే ముందు తాను తప్పకుండా 'దంగల్' వీక్షిస్తానని తాజాగా ఓ చర్చా కార్యక్రమంలో వెల్లడించారు. ఇప్పుడున్న రోజుల్లో కోలీవుడ్ చిత్ర పరిశ్రమకు రివ్యూలు హానికరంగా మారాయని ఆరోపించారు. "హిందీ చిత్ర పరిశ్రమలో సరైన చిత్రాలు రావడం లేదని.. రోజురోజుకీ పరిస్థితులు దిగజారుతున్నాయని చాలామంది అంటున్నారు. నిజం చెప్పాలంటే ఆ వ్యాఖ్యలతో నేను ఏకీభవించను. ఇటీవల ఆ పరిశ్రమకు చెందిన 'అమర్సింగ్ చంకీల' చూశా. ఇటీవల చూసిన గొప్ప చిత్రాల్లో అదీ ఒక్కటి. దక్షిణాదిలో తెరకెక్కించే చిత్రాల్లో స్థానిక పరిస్థితులు, ఆచార సంప్రదాయాలను ఎక్కువగా చూడొచ్చు. హిందీ సినిమాల్లో ఇప్పుడదే కొరవడింది. తమ స్థానిక స్థితిగతులను తెలియజేస్తూ అక్కడ కూడా సినిమాలు వస్తే బాగుంటుంది. భవిష్యత్తులో అలాంటి సినిమాలు రావాలని కోరుకుంటున్నా" అని చెప్పారు. '96'ను ఉద్దేశించి మాట్లాడుతూ.. బాలీవుడ్ కోసమే కథ రాసుకున్నానన్నారు. అభిషేక్ బచ్చన్‌తో ఆ సినిమా చేయాలనుకున్నానని తెలిపారు. తాను దర్శకత్వం వహించిన '96', 'మెయ్యజగన్'లను భవిష్యత్తులో తప్పకుండా హిందీలో రీమేక్ చేస్తానని వెల్లడించారు. "నెగటివ్ రివ్యూలు కోలీవుడ్ పరిశ్రమకు ప్రమాదకరంగా మారాయి. ఒక చిత్రాన్ని ఎలాగైనా కిందకు లాగాలని, తొలివారం కలెక్షన్లను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కొంతమంది రివ్యూవర్స్ ఇలాంటి పనులు చేస్తున్నారు" అని ప్రేమ్‌కుమార్ ఆరోపించారు.



## మీతో స్క్రీన్ షేరింగ్ ఎప్పటికీ మరువను



ప్రపంచవ్యాప్తంగా సినీప్రియులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వార్ 2' ఒకటి.అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటించారు. కియారా అడ్వాణీ హీరోయిన్‌గా కనిపించనున్నారు. తాజాగా ఆమె ఈసినిమాపై పోస్ట్ పెట్టారు. ప్రపంచం దీన్ని ఎప్పుడు చూస్తుందా? అని ఆసక్తిగా ఉన్నట్టు పేర్కొన్నారు. ఇటీవల ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు తెలుపుతూ తారక్, హృతిక్‌లు పోస్టు పెట్టిన సంగతి తెలిసిందే. అందులో హృతిక్ పోస్టును షేర్ చేసిన కియారా.. "ఈ సినిమా విషయంలో మీరెంత ఆసక్తిగా ఉన్నారో నేనూ అలానే ఉన్నాను. మీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఎన్టీఆర్‌తో కలిసి అయాన్ ముఖర్జీ సృష్టించిన అద్భుతాన్ని ప్రపంచం ఎప్పుడు చూస్తుందా? అని ఎదురుచూస్తున్నాను. మన టీమ్ మొత్తం ఈ సినిమాకు ప్రాణం పోసింది" అని రాసుకొచ్చారు.

ఇటీవల ఈ సినిమాపై పోస్ట్ పెట్టిన ఎన్టీఆర్.. హృతిక్ ఎనర్జీ తననెంతో ఆకర్షించిందని తెలిపారు. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నట్టు చెప్పారు. 'వార్ 2'తో అయాన్ ప్రేక్షకులకు పెద్ద సర్‌ప్రైజ్ సిద్ధం చేశారంటూ అభిమానుల్లో జోష్ నింపారు. హిట్ మూవీ 'వార్'కు సీక్వెల్‌గా రూపొందిన స్పై థ్రిల్లర్ సినిమా ఇది. భారీ మల్టీస్టారర్‌గా రూపొందుతోన్న ఈ సినిమాను ప్రకటించిన నాటినుంచి ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఆగస్టు 14న ఈ చిత్రం విడుదల కానుంది.